ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

జనగామ

20

గురువారం 31, ఆగస్టు 2017



కల్తీ వ్యాపారంపై
టాస్క్‌ఫోర్స్ దాడులు



దాడులు నిర్వహిస్తున్న పోలీసులు

- 5 లక్షల విలువైన లూజ్ ఆయిల్ సీజ్
- 15 మంది వ్యాపారులపై కేసులు

3

అనర్హులకు ఆసరా!

- అర్హతలు లేనివారూ ఆసరా పింఛన్లు అందుకుంటున్న వైనం
- అనర్హులు, చనిపోయిన పెన్షన్‌దారుల గుర్తింపులో వైఫల్యం
- మూడు నెలలకోసారి క్షేత్రస్థాయి పరిశీలనలు జరగని వైనం
- అమలుకు నోచుకోని జీవో నంబర్ 17

10



ఆధార్ తప్పనిసరి

సంక్షేమ పథకాల అమలులో దుబారాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పాఠశాల స్థాయి విద్యార్థుల లెక్క పక్కాగా తీసేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థుల ఆధార్ నెంబర్‌ను ఈ నెలాఖరులోగా 'చైల్డ్ ఇన్ఫో' అనే వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. గడువులోగా పూర్తి చేసే పనిలో విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే 81.5 శాతం నమోదు చేశామని చెబుతున్నారు. వంద శాతం పూర్తయితే జిల్లాలో బోగస్ విద్యార్థుల సంఖ్య ఏ పాఠశాలలో ఎంత ఉందో బట్టబయలు అవుతుంది.

- దేవరుప్పుల

- అన్ని పాఠశాలల్లో నమోదు చేయాల్సిందే
- విద్యార్థుల లెక్కలు తీస్తున్న విద్యాశాఖ
- నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకోవడమే లక్ష్యం
- నెలాఖరులోగా పూర్తిచేయాలని ఆదేశాలు
- జిల్లాలో 690 పాఠశాలలు 78,159 విద్యార్థులు
- ఇప్పటి వరకు 81.5 శాతం పూర్తి

2



సమీక్షకు హాజరైన ఐదు జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు



మాట్లాడుతున్న కడియం, కలెక్టర్ శ్రీదేవసేన



గడువులోగా 'మిషన్ భగీరథ' పనులు

- జనవరి 1 నుంచి ప్రతీ ఆవాసానికి తాగునీరు అందించాలి
- మహబూబాబాద్ సెగ్మెంట్‌కు రీ షెడ్యూల్ ఇవ్వాలి
- వరంగల్ అర్బన్‌లో నత్తనడకన పనులు
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- అలసత్వం వహిస్తే నష్ట పోయేది మనమే
- రేపటి నుంచి రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలి
- 10లోపు చెరువుల్లో చేప పిల్లలను వదలాలి
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- ఐదు జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష

వివరాలు : 11లో..

ఆధార్ తప్పనిసరి

- అన్ని పాఠశాలల్లో నమోదు చేయాల్సిందే
- విద్యార్థుల లెక్కలు తీస్తున్న విద్యాశాఖ
- నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకోవడమే లక్ష్యం
- నెలాఖరులోగా పూర్తిచేయాలని ఆదేశాలు
- జిల్లాలో 690 పాఠశాలలు 78,159 విద్యార్థులు
- ఇప్పటి వరకు 81.5 శాతం పూర్తి



దేవరుప్పుల: విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. కొందరు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యలో హెచ్చు తగ్గులను చూపిస్తూ నిధులు స్వాహా చేస్తున్నారు. దీంతో బోగస్ లెక్క తేల్చేందుకు, అక్రమాలకు తెర దించేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొస్తోంది. దీనిలో భాగంగా పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ నెంబర్లను చైల్డ్ ఇన్ఫో అనే వెబ్‌సైట్‌లో నమోదు చేయిస్తోంది. ఈనెలాఖరులోగా అనుసంధానం పూర్తి చేయాలని ఈనెల 4న జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఎంఈవోలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సీఆర్పీలు, కాంప్లెక్స్ హెచ్ఎంల సమావేశంలో సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర పరిశీలకులు జయాకర్ ఆదేశించారు.

పాఠశాలల్లో విద్యార్థుల లెక్క పక్కాగా ఉండడంలేదు. దీంతో కోట్ల రూపాయల నిధులు పక్కదారి పడుతున్నాయి. ఈవిధమైన చర్యలతో ప్రభుత్వం ఆశిస్తున్న ప్రయోజనం చేకూరడం లేదు. అక్రమార్కులు అడ్డంగా ప్రభుత్వ నిధులు మేస్తూండటంతో లక్ష్యం నీరు గారుతోంది. ఈ విషయాన్ని గుర్తించిన రాష్ట్ర విద్యాశాఖ విద్యార్థుల సంఖ్యలో కచ్చితత్వం తీసుకురావాలని నిర్ణయించింది. ఇందుకోసం పాఠశాలల్లో విద్యార్థుల ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాలో ఆధార్ నమోదు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది.

జిల్లాలో విద్యార్థుల సంఖ్య..

జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, కస్తూర్బా, గురుకులాలు, ట్రైబల్ వెల్ఫేర్, తెలంగాణ రెసిడెన్షియల్, మైనారిటీ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి మొత్తం 690 పాఠశాలలు ఉన్నాయి. వీటన్నింటిలో 78,159మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరందరి వివరాలు చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో ఆధార్ నమోదు చేయాలని ఆదేశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు చైల్ ఇన్ఫోలో నమోదైన విద్యార్థుల సంఖ్య 67,749కాగా వీరిలో 63,729 (81.5శాతం)మంది ఆధార్ వివరాలు మాత్రమే అను సంధానం చేశారు. నమోదు కాని విద్యార్థుల సంఖ్య బోగస్ అయి ఉండవచ్చని లేదా యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు ఆధార్ లేదనే సాకులు చెబుతున్నారని ఆరోపణలున్నాయి. విద్యాశాఖ సేకరించిన ప్రకారం ఈలెక్కల్లో తప్పులున్నట్లు తెలుస్తోంది. అంటే పాఠశాలల్లో కొందరు విద్యార్థులు లేకున్నా హెచ్ఎంలు ప్రైవేటు విద్యార్థులను చూపిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

ఆధార్ అనుసంధానం పూరైతే తర్వాత ఏ పాఠశాల నుంచి విద్యార్థుల సంఖ్య పెంచి చూపారో సులువుగా తెలిసే అవకాశం ఉంది. దొంగ లెక్కలన్నీ కొద్ది రోజుల్లో బట్టబయలు లయ్యే అవకాశాలు ఉన్నాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో తక్కువ సంఖ్యలో విద్యార్థులుంటే ఉపాధ్యాయులను వేరే ప్రాంతానికి స్థాన చలనం కల్పిస్తారని విద్యార్థుల సంఖ్యను పెంచి చూపేవారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని లెక్కల్లో చూపుతున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, వాటి బిల్లులు, దుస్తులు, పాఠ్య పుస్తకాలు ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఈ నెలాఖరులోగా యూడైస్ చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో అన్ని పాఠశాలల విద్యార్థుల ఆధార్‌ను అనుసంధానం పూర్తి చేయాలని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు రాష్ట్రస్థాయి అధికారులు ఆదేశించారు.



గడువులోగా పూర్తి చేయాలి..

- యాదయ్య, డీఈవో

చైల్డ్‌ఇన్ఫోలో ఆధార్‌సంఖ్య నమోదును గడువులోగా పూర్తి చేయాలి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదు. ఆధార్ అనుసంధానంతో విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంతో పాటు నిధుల వ్యయం పారదర్శకంగా ఉంటుంది. వంద శాతం నమోదుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి.

‘పాలశీతల కేంద్రాన్ని తరలించాలి’



ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యకు వినతిపత్రం అందిస్తున్న చైర్మన్, బీఎం తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్ : డివిజన్ కేంద్రం స్టేషన్‌ఘన్‌పూర్‌లో బాలికల హైస్కూల్ పక్కన ఉన్న పాల శీతలీకరణ కేంద్రాన్ని పట్టణానికి దూరంగా తరలించాలని కేంద్రం చైర్మన్ గాండ్ల రాజు, మేనేజర్ నీల సోమన్న కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు బుధవారం వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్రం జనావాసాల నడుమ ఉండడం వల్ల ఊరికి దూరంగా తరలించాలని స్థానికులు తరచు గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేస్తున్నారని అన్నారు. ఇదే రోడ్డులో తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఎస్‌టీవో, పీహెచ్‌సీ ఉండడంతో నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. 2002లో ఘన్‌పూర్ పాల కేంద్రం ప్రారంభం కాగా అంతకుముందు ఘన్‌పూర్, జఫర్‌గడ్, రాయపర్తి, రఘునాథపల్లి, చిలుపూర్, పాలకుర్తి మండలాల పాడి రైతులు వరంగల్‌కు పాలు తరలించే వారు. దీంతో తరచు పాలు విరిగిపోయి నష్టపోయేవారు. 2 వేల లీటర్ల సామర్థ్యంతో ప్రారంభమైన పాల కేంద్రం నేడు సీజన్‌లో 7 వేల నుంచి 10 వేల లీటర్ల పాలు సేకరించే స్థాయికి ఎదిగిందన్నారు. పాల కేంద్రం సామర్థ్యం 8 వేల లీటర్లు మాత్రమేనని, దీన్ని 10 వేల లీటర్లకు పెంచాలని కోరారు. అలాగే ఈ కేంద్రాన్ని ఊరికి దూరంగా అన్ని సౌకర్యాలతో నిర్మించి 92 గ్రామాలకు చెందిన 5 వేల మంది పాడి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, నీల రఘు తదితరులు పాల్గొన్నారు.

‘డిగ్రీ ఉమెన్స్ కళాశాలను వరంగల్‌కు తరలించాలి’

జనగామ ఎడ్యుకేషన్ : జనగామ ప్రగతి ఫార్మసీ కాలేజీలో నిర్వహిస్తున్న జ్యోతిరావు పూలే సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలను వెంటనే వరంగల్‌కు తరలించాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అమృత రాజు, ప్రధాన కార్యదర్శి అవినాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హన్మకొండ భీమారంలో ఉన్న రెసిడెన్షియల్ డిగ్రీ ఉమెన్స్ కళాశాలను బలవంతంగా జనగామకు తరలించారన్నారు. జనగామ ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేసిన సోషల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వరంగల్ నుంచి వచ్చి వెళ్లడానికి అనుకూలంగా లేదన్నారు. అధికార పార్టీ నాయకుల లాభర్జన కోసమే కళాశాలను జనగామ తరలించారని అన్నారు. వెంటనే ఈ కళాశాలను వరంగల్ జిల్లాకు తరలించాలన్నారు. లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అనిల్, సుధీర్ సాయి, ఆశ్విన్, సీఎంఎస్ నాయకులు భాగ్య, విలాసిని పాల్గొన్నారు.

‘డిగ్రీ అడ్మిషన్లకు అవకాశం కల్పించాలి’

పాలకుర్తి : డిగ్రీ చదువుకునే మొదటి సంవత్సరం విద్యార్థులకు కళాశాలల్లో చేరేందుకు ప్రభుత్వం మరోసారి అవకాశమివ్వాలని తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొట్టు శ్రీధర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీలో విద్యార్థులు చేరేందుకు రెండు విడతలుగా కౌన్సెలింగ్ నిర్వహించిందని అన్నారు. కాగా ఆసమయంలో సర్వర్ సమస్య తలెత్తడంతో కొంత మంది విద్యార్థులు హాజరుకాలేదని తెలిపారు. విద్యార్థులు నష్టపోకుండా మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ప్రశాంత్, ఉదయభాస్కర్, సురేష్, హరీష్ ఉన్నారు.

ఉస్మానియా ఆస్పత్రి ఆర్ఎంవోకు మాతృ వియోగం

నెక్కొండ: హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రి రీజనల్ మెడికల్ ఆఫీసర్(ఆర్ఎంవో) మహ్మద్ రఫీ తల్లి అఫ్జల్‌బీ (75) అనారోగ్యంతో బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి అఫ్జల్ బీ మృతదేహాన్ని సందర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతురాలికి నలుగురు కుమార్తెలు, అఫీజ్‌పాషా, యాకూబ్‌పాషా, అప్సర్ అన్నారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, జడ్పీకో-ఆప్షన్ సభ్యురాలు నుస్రత్‌తస్నీర్, వైస్ ఎంపీపీ సారంగపాణి, నాయకులు శివకుమార్, శ్రీకాంత్, యాకయ్య, వాగ్యానాయక్, లింగ్యానాయక్ ఉన్నారు.



మృతి చెందిన అఫ్జల్‌బీ మృతదేహాన్ని సందర్శిస్తున్న పెద్ది, ఎంపీపీ

‘వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి’



నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

జనగామ ఎడ్యుకేషన్ : విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని డీఈవో ఎస్.యాదయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏకశిల ఉపాధ్యాయ విద్యా కళాశాలలో తెలంగాణ రాష్ట్ర జానాభా విద్యావిభాగం ఆదేశానుసారంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన జానపద నృత్య పోటీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటి ఒత్తిడి సమాజంలో మనిషి వికాసానికి జానపద నృత్యాలు తోడ్పాడుతాయని, జానపద కళలను సంరక్షించుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మన భారత సంస్కృతీ, సంప్రదాయాలను ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం డీఎస్‌వో గౌసియాబేగం మాట్లాడుతూ ప్రజల జీవితంలో సంస్కృతీలో ఒక భాగమైన జానపద కళలను సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా ఎండీ. అమ్జద్ అలీ, రత్నాకర్ వ్యవహరించారు.

సోదరభావం ఆధారంగానే దేశ ప్రగతి సాధ్యం

సామాజిక సమరసత జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్



సదస్సులో మాట్లాడుతున్న శ్యాంప్రసాద్

జనగామ టౌన్ : ప్రజల్లో సోదరభావం, శాంతియుత పరిస్థితులతోనే దేశప్రగతి సాధ్యమవుతుందని సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్ అన్నారు. జనగామలోని ఎస్‌పీఆర్ పాఠశాలలో బుధవారం వేదిక జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో శ్యాంప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భిన్నత్వంలో గల ఏకత్వం గుర్తించి ప్రజల్లో సోదరభావం, మతసామరస్యం పెంపొందాలన్నారు. ఈ సందర్భంగా దేశచరిత్ర, సంప్రదాయాలు సమగ్రంగా వివరించారు. సదస్సులో డాక్టర్ శశిధర్, రావుల ఉపేందర్, డాక్టర్ మహేష్, వేణుకుమార్, మేక బాలసిద్ధులు, సతీష్, రాజ్‌కుమార్, స్వామి, రామకృష్ణ, వీరేందర్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా



తరిగొప్పుల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సోలిపూర్ రైతులు

తరిగొప్పుల: గతంలో భూస్వాములు అమ్మిన భూములు ఇపుడు సాదాబైనామాలో పట్టాలు కాకుండా వారి వారసులు మోకాలడ్డుతున్నారని, ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ సోలిపూర్ రైతులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సోమవారం సోలిపూర్ గ్రామంలో నిర్వహించిన పహణీ ప్రక్షాళణ కార్యక్రమంలో భూస్వాముల వద్ద గ్రామస్థులు గతంలో కొనుగోలు చేసిన భూములకు సంబంధించి పహణీలో తమ పేరును నమోదుచేయాలని వారు దరఖాస్తు చేసుకున్నారు. అయితే భూస్వాముల వారసులు వారి దరఖాస్తులను అడ్డుకున్నారు. దీంతో బుధవారం సోలిపూర్ రైతులు మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. తహసీల్దార్ మహ్మద్ సలీం స్పందించి రైతులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు.

సీఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగామ రూరల్: ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి మంజూరైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆయన నివాసంలో పంపిణీ చేశారు. రూ. కోటి 75 లక్షల విలుగల చెక్కులను అందచేశారు. జనగామ మండలం పెంబర్తి గ్రామానికి 6, ఎల్లంలకు 4, గానుగుపహాడ్‌కు 1, పసరమడ్లకు 1, వడ్లకొండకు ఇద్దరు, శామీర్‌పేటకు 6 చెక్కులు మంజూరు కాగా ఆయన బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని యాదగిరి, సర్పంచ్‌లు బాల్దె సిద్దిలింగం, మోత్కూరి కిషన్, బండ వెంకటేశం, ఎంపీటీసీ దేవునూరి చంద్రయ్య, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల: మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామానికి చెందిన బైరగోని వెంకట్రాజం, నర్సాపూర్ గ్రామానికి చెందిన బెల్లంపు సత్తమ్మలకు బుధవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జనగామలోని తన నివాసంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి, అదికారప్రతినిధి చిలువేరు లింగం, ఎంపీటీసి తాళ్లపల్లి అనిత రాజేశ్వర్ గౌడ్, దామెర ప్రభుదాస్, అంకం రాజారాం తదితరులు పాల్గొన్నారు.

గబ్బెట్టలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం

● రూ.30 లక్షల విలువైన భూమికి కంచె

రఘునాథపల్లి రూరల్: గబ్బెట్ట గ్రామంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైంది. సుమారు రూ. 30 లక్షల విలువచేసే ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన ప్రైవేటు వ్యక్తులు అక్రమించి కంచె వేశారు. ఈ దురాక్రమణపై గ్రామస్తులు భగ్గుమంటున్నారు. వివరాళ్లోకి వెళితే.. గబ్బెట్టలోని సర్వే నెంబర్ 389లో మొత్తం 5 ఎకాల భూమి ఉంది. ఈ భూమి 1979కి పూర్వం గంగసాని మధుసుధన్‌రెడ్డికి చెందినది కాగా, ఆయన నుంచి అదే గ్రామానికి చెందిన అరుణాకుల భద్రయ్య 1980లో కొనుగోలు చేశాడు. అయితే 1983లో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పెద్దఎత్తున వరదలు ఆ గ్రామాన్ని ముంచెత్తాయి. ఆ వరదల్లో అనేక ఇండ్లు నేల మట్టం అయ్యాయి. దీంతో బాధితులకు పునరావాసం కల్పించేందుకుగాను అరుణాకుల భద్రయ్య నుంచి ప్రభుత్వం 4.14 గుంటల భూమిని ఖరీదు చేసి సదరు డబ్బులు కూడా అందజేసింది. అనంతరం ఆ స్థలంలో వరదబాధితులు కొందరు ఇండ్లను నిర్మించుకోగా మరికొందరు అలాగే వదిలేశారు. ప్రస్తుతం భూముల ధరలు అమాంతం పెరిగిపోవడంతో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసిన కొందరు అరుణాలకుల భద్రయ్య కుమారులైన వీరన్న, శ్రీనివాస్‌ల పేరుచెప్పి వారి సహకారంతో ఆ భూమని ఆక్రమించి దాని చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. అదేమిటని గ్రామస్థులు ప్రశ్నించగా ప్రభుత్వానికి ఇచ్చింది కేవలం 4.14 ఎకరాలే. అది పోను మిగతా 26 గుంటల భూమి తమదేనని, అందువల్ల తాము కంచె వేసుకుంటున్నాం అని దబాయించినట్లు సర్పంచ్ పల్నాటి స్వప్న భర్త దశరథం తెలిపారు. జరిగిన విషయాన్ని ఆయన తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పాడు.



ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి కంచె వేసిన ప్రభుత్వ భూమి

సర్వే చేసి చర్యలు తీసుకుంటాం..

-తహసీల్దార్ రవిచంద్రారెడ్డి



గబ్బెట్టలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం మొత్తం 4.14 ఎకరాల భూమిని అరుణాలకు భద్రయ్య నుంచి కొనుగోలు చేసి అందుకు సంబంధించిన డబ్బులను అతనికి చెల్లించిది. భద్రయ్యకు గానీ, అతని వారసులకు గానీ ఎవరికి ఆ భూమిపై హక్కులు లేవు. అక్కడ ప్రస్తుతం ఉన్న భూమి 4.20 ఎకరాలు మాత్రమే. గతంలో భూమిని కొనుగోలు చేసిన వారు మోకాపై భూమి ఉన్నదీ లేనిది చూడకుండా రికార్డుల ఆధారంగా కొనుగోలు చేసి ఉంటారు. అందువల్ల వారికి ఇంకా అక్కడ భూమి ఉన్నట్లు భావిస్తున్నారు. కానీ ప్రభుత్వ భూమిలో కంచె వేస్తే చర్యలు తప్పవు. సర్వేకు ఆదేశించాం. సర్వే పూర్తి అయ్యాక చర్యలు తీసుకుంటాం.

కల్తీ వ్యాపారంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

● రూ.5 లక్షల విలువైన లూజ్ ఆయిల్ సీజ్

● రూ.12 వేల విలువైన గుట్కాలు స్వాధీనం

● 15 మంది వ్యాపారులపై కేసులు

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో బుధవారం పోలీసులు టాస్క్‌ఫోర్స్ బృందాలుగా ఏర్పడి కల్తీ వ్యాపారంపై ఉక్కుపాదం మోపారు. డీసీపీ తేజావత్ వెంకన్న పర్యవేక్షణలో ఏసీపీ టీ.పద్మనాభరెడ్డి పోలీసులు 9 బృందాలుగా ఏర్పడి, పట్టణంలోని నూనెషాపులు, పాన్‌డబ్బాలు, కిరాణం షాపులు హోల్‌సేల్ జనరల్, స్టోర్‌లను విస్తృతంగా తనిఖీలు చేశారు. రెండు ఆయిల్ డిపోలో సీల్ లేకుండా అమ్ముతున్న రూ. 5 లక్షల విలువైన నూనెను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. 13 షాపుల నుంచి రూ. 12,220 విలువగల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని, 15 మంది వ్యాపార సంస్థల యాజమానులపై కేసులు నమోదు చేశారు. దాడులలో సీఐలు ముసికె శ్రీనివాస్, తిరుపతి, ఎస్సై రవిందర్, పరమేశ్వర్, వీరభద్రరావు, రాజేష్, భరత్ పాల్గొన్నారు.

చెరువులు నింపాలని కాంగ్రెస్ ధర్నా

నర్మెట: నర్మెట, తరిగొప్పుల మండలాల్లో చెరువులను నింపాలని బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, కొమురవెళ్లి దేవస్థాన మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో నర్మెట మండలంలో నాలుగు రిజర్వాయర్లు నిర్మించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు దాటుతున్నా మండలకేంద్రంలో ఒక్క చెరువును కూడా నింపలేదని విమర్శించారు. మండలంలో ఉన్న రిజర్వాయర్ల నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారే తప్ప మండలంలో చెరువులను నింపడం లేదన్నారు. మండలకేంద్రంలోని ఊరచెరువు, నల్లచెరువు, గండిరామవరం పెద్ద చెరువు, మచ్చుపహడ్ రామ్‌బలరాం, కేశవకుంటలో గోదావరి జలాలు నింపాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ధర్నాకు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగిటి అంజయ్య, కళ్యాణం మురళి, వగలబోయిన యాదగిరి, సారాబు మధు, రాజిరెడ్డి, కన్నెబోయిన రామకృష్ణ, బెడుదం సుధాకర్, కొన్నె అంజయ్య, బండి అశోక్, గొట్టె వెంకటయ్య, బండ రమేష్, బుస అంజయ్య, యాదగిరి, బబ్లు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గద్దల కిషోర్‌కుమార్, ఎసల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



నర్మెట చౌరస్తాలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వృద్ధురాలిపై పిచ్చికుక్కల దాడి

కొడకండ్ల : మండల కేంద్రంలో పిచ్చికుక్కల స్వైరవిహారం రోజు రోజుకూ పెరిగి పోతుండటంతో రాత్రిపూటేకాక పగలు కూడా చిన్నపిల్లలు, వృద్ధులు బయట ఒంటరిగా తిరగలేకపో తున్నారు. ప్రభుత్వ పాఠశాల వెనక వీధిలో నివాసముండే 68 సంవత్సరాల వృద్ధురాలు రుద్ర రుక్కమ్మపై వాళ్లింటిముందే బుధవారం పిచ్చికుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఆమె అరుపులు విన్న మనుమడు బయటకు వచ్చి ఆమెను కాపాడకపోతే పరిస్థితి మరింత తీవ్రంగా ఉండేదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు సరైన చర్య తీసుకుని పిచ్చికుక్కల బాధను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



గాయపడిన రుక్కమ్మ

నిమజ్జనం నిర్విఘ్నంగా సాగాలి: ఏసీపీ

స్టేషన్‌ఘన్‌పూర్: వినాయక నిమజ్జనం నిర్విఘ్నంగా సాగాలని, అందుకు ఉత్సవ కమిటీలు, ప్రజలు సహకరించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ పుల్లా సంజీవరావు కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో నిమజ్జనంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ కట్టపై ఏర్పాటు చేసిన నిమజ్జన కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి వినాయకులను సకాలంలో తీసుకు వచ్చి నిమజ్జనం ప్రశాంతంగా, శాంతియుతంగా సాగేలా చూడాలన్నారు. నిమజ్జన ప్రదేశానికి చిన్నపిల్లలు, వృద్ధులను తీసుకురావద్దని, పోలీసుల సూచనల మేరకు వినాయకులను తీసుకు వచ్చి నిమజ్జనం చేయాలని అన్నారు. తొమ్మిది రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచిన గణనాథులను అంతే భక్తితో నిమజ్జనం చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సదస్సులో సీఐ రావుల నరేందర్, ఎస్సై కరుణాకర్ ఉన్నారు.





మాట్లాడుతున్న ఏసీపీ సంజీవరావు (పైన) హాజరైన వినాయక మండళ్ల నిర్వాహకులు

ప్రారంభానికి ముస్తాబైన స్త్రీశక్తి భవనం

● రేపు ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా ప్రారంభం



రఘునాథపల్లిలో ప్రారంభానికి ముస్తాబైన స్త్రీ శక్తి భవనం

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సముదాయంలో నిర్మించిన స్త్రీశక్తి భవనం ప్రారంభానికి ముస్తాబయింది. సెప్టెంబర్ 1న ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య దీన్ని ప్రారంభిస్తారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి ముంజూరైన రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన స్త్రీశక్తి భవన నిర్మాణానికి ఎన్నో అడ్డంకులు, అవాంతరాలు ఎదురైనప్పటికీ రఘునాథపల్లి సర్పంచ్ ఎండీ. బాషుమియా పట్టువదలని దీక్షతో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎట్టకేలకు పూర్తి చేయడంలో కృతకృత్యులయ్యారు. ఇందుకు సర్పంచ్ దంపతులు సఫియాబేగం- బాషుమియాకు మహిళ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇరుకైన కిరాయి ఇళ్లల్లో కష్టాలు వెళ్లదీస్తున్న మండలంలోని 53 గ్రామైక్య సంఘాలు, 1242 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సుమారు 12842 మంది మహిళల కష్టాలు ఈ భవనంతో తీరనున్నాయి. దీంతో మహిళ సంఘం సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'జిల్లా సదస్సును విజయవంతం చేయాలి'

పాలకుర్తి: జనగామలో గురువారం జరిగే ఎంబీసీ సంఘం జిల్లా సదస్సును విజయవతం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ సాంబరాజు యాదగిరి కోరారు. బుధవారం మండలకేంద్రంలో ఎంబీసీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో వెనుకబడిన 105 కులాలు 34 శాతం ఉన్నాయన్నారు. ఆ కులాలకు సామాజికంగా న్యాయం జరగడంలేదని, ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబీసీ హక్కుల సాధన కోసం జిల్లాకేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో ఎంబీసీ జిల్లా సదస్సుకు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. సమావేశంలో చిట్యాల సమ్మయ్య, ఏదునూరి మదార్, లొంక ఐలయ్య, ఉప్పలయ్య ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

- సాక్షరభారత్ కోఆర్డినేటర్ల డిమాండ్
- పలు చోట్ల నిరసన దీక్షలు ప్రారంభం


జనగామ ఎంపీపీకి వినతిపత్రం అందజేస్తున్న సాక్షరభారత్ కో- ఆర్డినేటర్లు

జనగామ రూరల్: సాక్షరభారత్ గ్రామ, మండల కో- ఆర్డినేటర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామని ఎంపీపీ బైరగోని యాదగిరి అన్నారు. బుధవారం మండల, గ్రామ కో-ఆర్డినేటర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపట్టారు. అంతకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీపీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని, అందులో భాగంగా బుధవారం నుంచి నిరసన దీక్షలు చేపడున్నామని మండల కో- ఆర్డినేటర్ పోగుల చంద్రారెడ్డి, బైరి ఉప్పలయ్య, యాపారపు యాకూబ్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ కో- ఆర్డినేటర్లు జె. ప్రేమలత, పి. నర్సింహస్వామి, వజ్జ పర్శరాములు, కనకాచారి, రామనర్సమ్మ, జ్యోతి, శ్రీలత, సునీత, హేమదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట: సాక్షరభారత్ కోఅర్డినేటర్లకు ప్రభుత్వం ఉద్యోగభద్రత కల్పించాలని సాక్షర భారత్ మండల కోఅర్డినేటర్ సింగారపు భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. సాక్షరభారత్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంసీవో మాట్లాడారు. హెచ్ఆర్‌పే పాలసీ, కార్మిక చట్టాలను అమలు చేస్తూ ప్రమాద బీమా వసతి కల్పించాలన్నారు. కార్యక్రమంలో కోఅర్డినేటర్లు నాగపూరి రాజు, జోసెఫ్, లత, మహేశ్వరి, రేణుక, జ్యోతి, మంజుల, రమేష్, మోహన్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి రూరల్: మండంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న సాక్షర భారతి కోఆర్డినేటర్లుకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచి, సకాలంలో అందించాలని, పెండింగ్‌లో ఉన్న మూడేళ్ల పేపర్ బిల్లులను, అదే విధంగా టీఏ, డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగుతున్నట్లు సాక్షరభారత్ కో ఆర్డినేటర్లు ఎంపీడీవో శ్రీనివాస్‌కు నోటీసు ఇచ్చారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ రాంధన్, వివిధ గ్రామాల కోఆర్డినేటర్లు మునిపట్ల వెంకటరత్నం, రంగు యాదగిరి, లింగం, తదితరులున్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్న పేట: సాక్షరభారత్ కో అర్డినేటర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సాక్షరభారత్ మండల కోఅర్డినేటర్ వి.సుజాత అన్నారు. సాక్షరభారత్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంసీవో సుజాత మాట్లాడారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సాక్షరభారత్ గ్రామకోఆర్డినేటర్లు సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లాఅధ్యక్షుడు సలేంద్ర సోమన్న మాట్లాడారు. సమ్మెలో జయ,స్వప్న,ఉప్పలయ్య, శైలజ, సుజాత, కేదారితదితరులున్నారు.

గణేశ్ మండపాల్లో అన్నదానం

గుండాల: మండలంలోని సుద్దాలలో బుధవారం వినాయకుడి వద్ద గ్రామానికి చెందిన అండెం యాదిరెడ్డి, రాజిరెడ్డి, సోమిరెడ్డి, కిష్టయ్యలు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి. వేణుగోపాల్‌రెడ్డి, లింగయ్య, వెంకటరెడ్డి, మధు, రాజు, ధన్‌రాజు, నాగరాజు, సాయికిరణ్‌రెడ్డి, మంజుల, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కూరెల్లి పెద్ద ఉపేందర్, పజ్జూరి రాజు, శ్యాంశెట్టి శంకరయ్య, బచ్చు చిరంజీవి, ఓరుగంటి శంకర్‌లింగం, గందె వీరయ్య, సోమేశ్వర్, పడకంటి రవీందర్, గజ్జివీర వజ్రయ్య, నాగబండి ప్రకాశ్, జయరాములు, దారం లక్ష్మీనారాయణ, గందె లిరిల్, రవి, శ్రావణ్, బెలిదె శ్రీనివాస్, మొగిలిపల్లి నాగరాజు, కూరెల్లి వేదకుమార్ పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేటలో శ్రీకోదండరామస్వామి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవారాత్రోత్సవ మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. సుమారు 500 మందికి అన్నదానం చేశారు.

పాలకుర్తి: మండలంలోని పాలకుర్తి, బమ్మెర గ్రామాల్లో గణేష్ మండపాల్లో అన్నదానం కార్యక్రమం చేశారు. పాలకుర్తి టెంపుల్ కాలనీలో ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానానికి డీసీసీబీ చైర్మన్ రాఘవరెడ్డి హాజరయ్యారు. బమ్మెరలో పోతన యూత్ ఆధ్వర్యంలో పెంధోట ఉదయ్, చీనూరి యాకయ్య, సభ్యులు మారం రవి, సునిల్ తదితరులున్నారు.

తరిగొప్పుల: మండలకేంద్రంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణనాథుడి మండపం వద్ద మహాఅన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ మహ్మద్ సలీం ముఖ్య అతిథిగా హజరయ్యారు. నిమజ్జన సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి అంతరాయ కలుగకుండా సాయంత్రం 7 గంటలలోపే పూర్తిచేయాలని మండపనిర్వాహకులకు సూచించారు.


రఘునాథపల్లిలో అన్నదానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

'ఇసుకను ఇతర గ్రామాలకు తరలించొద్దు'

దేవరుప్పుల: కడవెండి గ్రామం నుంచి ఇతర గ్రామాలకు ఇసుకను తరలించవద్దని ఆ గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. బుధవారం గ్రామస్థుల అంగీకారం మేరకు గ్రామ సర్పంచ్ సుడిగెల హన్మంతుతో పాటు వార్డుసభ్యులు తీర్మానం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ హన్మంత్ మాట్లాడుతూ గ్రామ అవసరాల కోసమే వాగులోని ఇసుకను వాడుకోవాలని ఇతర గ్రామాలకు, మండలాలకు ఇక్కడి నుంచి ఇసుకను తరలించేది లేదని స్పష్టం చేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు తహసీల్దార్ వీరస్వామికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సరోజన, పలు పార్టీల నాయకులు పెద్ది రవీందర్, పి. ఆంజనేయులు, వెంకన్న. సత్యనారాయణ, బి. వెంకన్న. సోమనారాయణ, నర్సయ్య, కిష్టయ్య, రమేష్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఘన్‌పూర్ నియోజకవర్గంలోని పేదలకు వ్యాధుల నిర్ధారణ కోసం హైదరాబాద్ కామినేని ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యపరీక్షా శిబిరాలు నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ నాయకుడు రాజారపు ప్రతాప్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.ప్రసాదరావు వెల్లడించారు. బుధవారం ఘన్‌పూర్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సెప్టెంబర్ 5న చిలుపూర్‌లో వైద్య పరీక్షా శిబిరం ప్రారంభమవుతుందన్నారు. అదే రోజు మిగతా మండలాల్లో ఏ రోజు శిబిరాలు నిర్వహించేది ప్రకటిస్తామన్నారు. శిబిరాల నిర్వహణకు అంగీకరించిన ఆసుపత్రి ఎండీ శశిధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దీని కోసం ఆరోగ్యశ్రీ, హెల్త్‌కార్డులు, ఆరోగ్యభద్రతకార్డులు ఉపయోగించవచ్చన్నారు. సమావేశంలో గంగాధర్, శ్రీకాంత్, సర్పంచ్‌ల ఇ.ప్రతాప్, రాజయ్య, ఎంపీటీసీలు జైహింద్‌రాజు, ఉపేందర్, తదితరులున్నారు.

వాలీబాల్‌లో రాణించిన విద్యార్థులు

జఫర్‌గడ్: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో జఫర్‌గడ్ విద్యార్థులు ద్వితీయస్థానం సాధించారు. 26, 27 తేదీల్లో నల్లగొండలోని డాన్ బాస్కో స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించిన పోటీల్లో మండలంలోని హిమ్మత్‌నగర్, మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు సిహెచ్.మల్లయ్య, పి.ప్రశాంత్, కె.రంజిత్, సిహెచ్.మహేష్, టి.మోహనకృష్ణ, జె.సాయికుమార్, జె.నాగరాజు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. 17, 18 తేదీల్లో వరంగల్ అర్బన్ జిల్లాలోని కాజీపేటలో నిర్వహించిన రూరల్ ఒలింపిక్ వాలీబాల్ జిల్లాస్థాయి పోటీలో వీరు ఉత్తమ ప్రతిభను కనపరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరిలో హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాలకు చెందిన సీహెచ్.మల్లయ్య, పి.ప్రశాంత్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరగనున్న జాతీయ స్థాయి క్రీడల్లో వీరు పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు సాకి కుమారస్వామి తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను ఎంపీపీ జి.స్వరూప, జడ్పీటీసీ బి.అరుణశ్రీ, సర్పంచ్‌లు ఇంతల రమేష్, డి.స్వరూప, హిమ్మత్‌నగర్ ఉన్నతపాఠశాల హెచ్‌ఎం సుబ్బారావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డి.శ్రీకాంత్, ఆంజనేయులు అభినందించారు.

మట్టి గణపతే మహా గణపతి..


మట్టి విగ్రహాలకు పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రఘునాథపల్లి: ఓవైపు గణపతిపై భక్తిని ప్రదర్శిస్తూనే... మరోవైపు పర్యావరణంపై తమకున్న బాధ్యతను చాటి చెబుతుంది ఓ ఉపాధ్యాయురాలు. మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతిష్ఠించిన మట్టి విగ్రహాలే ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. రసాయన విగ్రహాల వల్ల ప్రకృతికి కలిగే నష్టాన్ని మట్టి ప్రతిమలతో కలిగే మేలును కళ్లకు కట్టినట్లుగా ప్రజలకు వివరించడానికి కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సూర్యకళ విశేష కృషి చేస్తూ ప్రజలను చైతన్యపరచడంలో సఫలీకృతురాలయింది. చక్కని ఆకృతిలో ఉన్న మట్టి విగ్రహాలు అందరినీ ఆకట్టుకోవడం విశేషం. రానున్న రోజుల్లో మట్టి విగ్రహాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేయడం మరో విశేషం.

4న క్రీడాకారుల ఎంపిక

కొడకండ్ల: సెప్టెంబర్ 4న మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక కోసం క్రీడోత్సవాలను జడ్పీహెచ్ఎస్ కొడకండ్లలో నిర్వహించనున్నట్లు హెచ్‌ఎం వీరేశలింగం తెలిపారు. పాఠశాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలలో పాల్గొనాలనుకునే మండలంలోని 14, 17 సంవత్సరాలలోపు విద్యార్థులు తమ వెంట ఆధార్ కార్డు తీసుకుని రావాలన్నారు.

ఆటో రిఫ్రాక్టర్ మీటర్ ప్రారంభం

దేవరుప్పుల: మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కంటి పరీక్షలు నిర్వహించేందుకు ఆటో రిఫ్రాక్టర్ మీటర్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, కలెక్టర్ శ్రీదేవసేన, లయన్స్‌క్లబ్ గవర్నర్ పి. సంపత్‌రెడ్డి ప్రాంరంభించనున్నట్లు లయన్స్ క్లబ్ దేవరుప్పుల అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి తెలిపారు.

'గణేశ్ నిమజ్జనంలో దేశసంస్కృతి ఇనుమడించాలి'

జనగామ టౌన్: గణేశ్ నిమజ్జన ఉత్సవాలు మన దేశ సంస్కృతి, సంప్రదాయలు ఇనుమడించే విధంగా శాంతియుతంగా కొనసాగించాలని గణేష్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి వాసు పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలో బుధవారం గణేష్ ఉత్సవ సమితి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని గణేష్ ఉత్సవమండలి సభ్యులకు టోపీలు, కండువాలు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డీసీపీ తేజావత్ వెంకన్న, ఏసీపీ టి.పద్మనాభరెడ్డి, సీఐ ముసికె శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్‌రెడ్డి తదితరుల పాల్గొని ఉత్సవాలు శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రవీందర్, ప్రవీణ్, బాలనారాయణ, మునిసిపల్ వైస్‌చైర్మన్ వెంకట్ పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన ముదిరాజ్ నాయకులు

చిలుపూర్: ముదిరాజ్ మహాసభ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై కరుణాకర్‌ను ఘనంగా సన్మానించారు. బుధవారం మహాసభ మండలాధ్యక్షుడు జంగిటి కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైకి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా విశిష్ట సేవలందించి ప్రజలతో మమేకమై ప్రభుత్వంచే గుర్తించబడి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరెన్నో అవార్డులు స్వీకరించి ప్రజల మన్ననలు మరింతగా పొందాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముప్పారపు కుమారస్వామి, పిట్టల రవి, దారం సాంబరాజు, నీల రాజు, వెంకన్న, మల్లేష్, శవ్వ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: రాష్ట్రస్థాయిలో ప్రకటించిన ఉద్యోగుల ఇన్సెంటివ్ అవార్డు అందుకున్న శివునిపల్లి పీఎస్ హెచ్ఎం తహసిన్ సేవలు ఆదర్శనీయమని హైస్కూల్ హెచ్ఎం కె.విజయ అన్నారు. బుధవారం శివునిపల్లి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తహసిన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు. అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తు కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు స్ఫూర్తినిస్తున్న ఆయన అభినందనీయులన్నారు. సమావేశంలో త్రీ ఆర్స్ అమలులో ఎదురవుతున్న ఇబ్బందులపై ఉపాధ్యాయులు చర్చించారు. ప్రతి గ్రూపులోని విద్యార్థులకు సామర్థ్యాలు వచ్చేలా కృషి కొనసాగించాలని డీఆర్‌పీ ఎ.సతీష్ కోరారు.

డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

కొడకండ్ల: డాక్టర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీలో ప్రవేశాలకు గడువు సెప్టెంబర్ 7 వరకు పొడిగించినట్లు కొడకండ్ల అధ్యయన కేంద్రం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ధర్మేంద్ర తెలిపారు. మండలకేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు.


'మొక్కలకు నీరు పోయాలి'

జఫర్‌గడ్: హరితహారంలో నాటిన మొక్కలకు నీరు పోసి వాటిని కాపాడాలని ఈజీఎస్ ఏపీవో టి.సుబ్రమణ్యం అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హరితహారంలో గ్రామాల్లో నాటిన మొక్కలు ఎండకుండా నీరు పోయించాలన్నారు. కార్యక్రమంలో కిరణ్‌కుమార్, టీఏలు స్వరూప, యాకయ్య, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల సమ్మె

జనగామ టౌన్: న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులు కొనసాగిస్తున్న సమ్మె బుధవారం 15వ రోజు కొనసాగింది. డీఆర్‌డీఏ కార్యాలయం వద్ద సమ్మె కొనసాగిస్తున్న ఉద్యోగులు ఎంపీ, ఎమ్మెల్యేలు, మంత్రులకు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వినతులు పంపించారు. సమ్మెలో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, అరుణ్‌కుమార్, రజిత, జ్యోతి, మహేందర్, వివిధ మండలాల సెర్ప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మాదారం కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడిగా అశోక్



రఘునాథపల్లి రూరల్: మండలంలోని మాదారం గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడిగా బాల్నే అశోక్ ఎన్నికైనట్లు పార్టీ మండలాధ్యక్షుడు మంద రమేష్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా వెంకటనర్సయ్య, ప్రధానకార్యదర్శిగా తిరుపతి, సహాయకార్యదర్శిగా యాదగిరి, పరుశరాములు, ఎమ్డీ ఇస్లాం, నర్సింహ, కోశాధికారిగా సంపత్, కార్యవర్గసభ్యులుగా రాజ్‌కుమార్, మల్లయ్య, దేశ్య, తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు. సమావేశంలో ఎ. బాలస్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొడకండ్ల: మండలంలోని ఏడునూతులలో కుదురుపాక ఐలమ్మ (45) మంగళవారం మృతిచెందగా సర్పంచ్ జ్యోతి, ఎంపీటీసీ మేరీ, ఏఎంసీ డైరెక్టర్ వీరసోములు, ఉపసర్పంచ్ బ్రహ్మచారి, కుదురుపాక యాదయ్య తదితరులు ఆమె కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

సెప్టెంబర్ 1న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పిలుపు

జనగామ టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆల్‌పెన్షన్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రామస్వామి, ఎస్.వీరన్నలు డిమాండ్ చేశారు. జనగామలో బుధవారం జరిగిన అసోసియేషన్ జిల్లాస్థాయి సమావేశంలో ఇరువురు పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 1న జరుగు ఆందోళన కార్యక్రమాలకు అసోసియేషన్ ద్వారా సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. సమావేశంలో తిరుపతిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, చక్రపాణి, మారుతమ్మ పాల్గొన్నారు.



కొడకండ్లలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీసీపీఎస్ఈఏ నాయకులు

కొడకండ్లలో..

కొడకండ్ల: సెప్టెంబర్ 1న సామూహిక సెలవుతో నిరసనలు చేపట్టాలని రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు నేతి కొండయ్య కోరారు. మండలంలోని మొండ్రాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టీసీపీఈఏ ఆధ్వర్యంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులంతా సెప్టెంబర్ 1న సామూహిక సెలవును కోరుతూ చీటీని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లుకు అందజేశారు. అనంతరం సంఘనాయకులు ధర్నా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. సమావేశంలో కె.సోమయ్య, ఎస్ అంజయ్య, కె.రాంబాబు, కె.బాలరాజు, ఎస్.విఠల్‌రెడ్డి, పి.సత్యనారాయణ, నరహరి, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: సీపీఎస్‌ను రద్దు చేయాలని మండల టీయూటీఎఫ్ మండల కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మాణించింది. మండలకేంద్రంలో జరిగిన సంఘం మండల సమావేశానికి అధ్యక్షుడు పి.భాస్కర్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర రమేశ్, ఈర్యానాయక్ నాయకులు భగవాన్‌రెడ్డి, రావుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీపీఎస్ అంతం టీయూటీఎఫ్ పంతమన్నారు. సెప్టెంబర్ ఒకటిన పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటిస్తూ టీయూటీఎఫ్ ధర్నాలు చేపడుతుందని తెలిపారు.

జఫర్‌గడ్‌లో..

జఫర్‌గడ్: సెప్టెంబర్ 1న కలెక్టర్‌రేట్ ఎదుట జరగనున్న ఉపాధ్యాయుల ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల రాజు, కె.భిక్షపతి, ఎన్.సోమయ్య పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ ధన్నా కార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల వారు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో బి.వెంకటేశ్వర్ రావు, టి.నీలకంఠం, బి.శ్రీనివాస్, ఎన్.పద్మ, జి.సుష్మిత తదితరులు పాల్గొన్నారు.

రెచ్చిపోయిన ఆకతాయిలు

- అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిన చీటూరు జడ్పీ పాఠశాల
- ఇటుక గోడను కూల్చేసి, నల్లబల్లను ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు



ఆకతాయిలు ధ్వంసం చేసిన గోడ



చెత్తకుప్పలో పడిఉన్న బ్లాక్‌బోర్డ్

లింగాలఘణపురం: మండలంలోని చీటూరు జడ్పీ ఉన్నత పాఠశాల అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారింది. రెండు రోజులుగా ఇక్కడ రాత్రి వేళలో గుర్తు తెలియని వ్యక్తులు మద్యంమత్తులో చిందులు వేస్తూ బ్లాక్‌బోర్డును ధ్వంసం చేశారు. అంతేగాక పాఠశాలలో కొత్తగా నిర్మిస్తున్న తరగతిగది ఇటుక గోడలను కూల్చేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన హెచ్ఎం శంకర్‌రెడ్డి సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ ఉప్పల మధు దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామస్థులు బుధవారం సమావేశమయ్యారు. పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ వ్యక్తులను గుర్తించేందుకు గ్రామస్థులు అనుమానితులను పిలిపించారు. అయితే గ్రామంలో అనుమానితులపై లింగాలఘణపురం పోలీస్‌స్టేషన్‌లో హెడ్మాష్టర్ శంకర్‌రెడ్డి, స్కూల్‌కమిటీచైర్మన్ సత్తయ్య ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ రోజు కొంత మంది యువకులు రాత్రివేళలో పాఠశాలలోకి వచ్చి మద్యం సేవించి ఫర్నీచర్‌ను ధ్వంసం చేయడం పరిపాటిగా మారుతుందని వాపోయారు. మంగళవారం రాత్రి ఏకంగా పాఠశాల ఇటుక గోడను కూడా ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదిలో ఉన్న బ్లాక్‌బోర్డును చెట్లపొదల్లో పడేసి ధ్వంసం చేశారు. ఆకతాయిల వికృతచేష్టలతో విద్యార్థులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని హెచ్ఎం శంకర్‌రెడ్డి తెలిపారు. అలాంటి వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

'గ్రామీణ వైద్యుల శిక్షణను ఐఎంఏ వ్యతిరేకించడం సరికాదు'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఎంతో కాలంగా గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం ఇచ్చే శిక్షణను ఐఎంఏ వద్దని అనడం సరికాదని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.సత్యనారాయణ అన్నారు. బుధవారం ఘన్‌పూర్‌లో నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో ఐఎంఏ వైద్యుల వద్ద పని నేర్చుకున్న వారే ప్రస్తుతం గ్రామాల్లో సేవలు అందిస్తున్నారన్నారు. 2008లో 10 మాసాల శిక్షణ పూర్తి చేశారని, ఇప్పుడు రెండో విడత శిక్షణకు ప్రభుత్వం సిద్ధం కాగా వద్దనడం విడ్డూరమన్నారు. ఐఎంఏ గ్రామీణ వైద్యులపై బురద చల్లే ప్రయత్నం మానుకుని సహకరించాలన్నారు. సమావేశంలో జి.గట్టయ్య, శ్రీనివాస్, రమేశ్, రామకృష్ణ, సదానందం, ఉమాశంకర్, సంపత్‌రెడ్డి, రాజన్‌బాబు, రత్నాకర్‌రెడ్డి, దినేష్, కుమారస్వామి, రవి, చంద్రమౌళి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'రైతు కమిటీ' సమావేశాలు

లింగాలఘణపురం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామాల్లో రైతులతో సమన్వయ సమావేశాలు జరిగాయి. మండలంలోని కళ్లెం, సిరిపురం, జీడికల్, గుమ్మడవెల్లి, లింగాలఘణపురం, నెల్లుట్ల, నాగారం గ్రామాల్లో రైతు సమన్వయ సమితి సమావేశాలు ఏర్పాటు చేసి కార్యవర్గాలనికి చెందిన పదవులపై చర్చలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొల్లంపల్లి నాగేందర్, కన్వీనర్ చిట్ల ఉపేందర్‌రెడ్డి, రాజు, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, శ్యాంప్రసాద్, రజిత, యాదయ్య, చంద్రకళ, మదార్ ఎంపీటీసీలు కృష్ణ, లక్ష్మి, వాణీశ్వరి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి'



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

లింగాలఘణపురం: క్రీడలు స్నేహసంబంధాలను మెరుగు పరుచడంతో పాటుగా మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని తహసీల్దార్ డాక్టర్ కన్నం నారాయణ సూచించారు. బుధవారం చీటూరులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17, మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటుగా క్రీడాంశాల్లో కూడా పట్టు సాధించాలన్నారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తహసీల్దార్ రూ. 2వేలు, ఎంపీటీసీ ఉప్పల మధు తన వంతుగా రూ. 1500 ఆర్థికసాయాన్ని ఎస్‌జీఎఫ్ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రారెడ్డి, హెడ్మాష్టర్ శంకర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ కైరిక హన్మంతరావు, పీఈటీలు ముస్తఫా, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, పద్మ, విజయలక్ష్మి మనోజ్ కుమార్, నరేశ్, సర్పంచ్ పద్మ, ఎస్ఎంసీ చైర్మన్ సత్తయ్య, చీటూరి నర్సింహులు, సోమయ్య, అంజయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఆక్రమణదారులపై చర్యలేవి?'

స్టేషన్‌ఘన్‌పూర్: వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే దారి (పాణాది) ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఏడాది కిందట ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని మండలంలోని తాటికొండకు చెందిన నీల రాజు అనే రైతు ఆరోపించాడు. బుధవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామంలోని గాలిగుట్ట కింద ఉన్న తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లే దారిని నీల చిన్నకొంరయ్య, అక్కెనపల్లి మల్లయ్య ఆక్రమించుకోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశాడు.

జాగృతి విద్యార్థి విభాగం

జిల్లా కో-కన్వీనర్‌గా దుర్గాప్రసాద్

జనగామ ఎడ్యుకేషన్: తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జనగామ జిల్లా కో- కన్వీనర్‌గా ఎడ్లబండి దుర్గాప్రసాద్‌ను నియమించినట్లు టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొత్తకొండ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడారు. జాగృతి ఆశయ సాధనకు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ పదవీ రావడానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు దుస్తుల పంపిణీ

రఘునాథపల్లి రూరల్: మండలంలోని బాంజీపేట గ్రామపంచాయతీ పరిధిలోని పిట్టలగూడెంలో వరంగల్‌కు చెందిన వర్ధన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కత్తుల లక్ష్మి, రవీందర్, కళాధర్‌లు బుధవారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ త్వరలో పిట్టలగూడెంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. పేదలకు సాయం అందించడం కోసం తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. నిరుపేదలు, అనాథలకు సాయం చేయడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆమె కోరారు. పిట్టలగూడెం వాసులకు ప్రభుత్వం ఇళ్లు, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు.

'కస్తూర్బా' హాస్టల్‌లో బ్రోచర్ ఆవిష్కరణ

తరిగొప్పుల: మండలకేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో పిల్లలను చేర్పించాలంటూ తయారు చేసిన ప్రత్యేక ప్రకటన పత్రాన్ని ఎంఈవో భగవాన్ నాయక్ ఆవిష్కరించారు. బుధవారం మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వసతి గృహంలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి ఆయన సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి స్వప్న, ప్రధానోపాధ్యాయుడు మొగిళిచర్ల చంద్రమౌళి, సీఆర్పీ మధు, అరుణజ్యోతి, హేమలత, స్పందన, అనిత తదితరులు పాల్గొన్నారు.



WANTED
★ Ward Boys (2pm - 10pm) & GNM's for Balaji Hospital, SVN Road, Opp : Ramlaxman Theatre, Wgl. Cont : 9963641616, 0870-2501919
AJW- 10985

గుమస్తాలు కావలెను
★ కిరాణం షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన గుమస్తాలు కావలెను. వరంగల్ వారికే ప్రాధాన్యత మణికంఠ కిరాణం, అండర్ బ్రిడ్జ్‌రోడ్, వరంగల్. సంప్ర : 9908883258
AJW-10981

WANTED
★ Receptionist - 2, Data Entry Operator - 30, Graduate with Computer Knowledge, Computer Accountants - 6, Commerce Graduate with Tally - 9, Cont : NIMS Advanced Computer Education, Patti Siddiah Complex, Jangaon. Cell : 8686863672
AJW-

పార్ట్‌నర్స్ కావలెను
★ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న పాఠశాలను మరింత డెవలప్‌మెంట్ చేయడం కోసం ఇన్వేస్ట్‌మెంట్ చేసే సామర్థ్యం ఉన్న పార్ట్‌నర్స్ (వర్కింగ్ / స్లిపింగ్) కావలెను. గోపాల్‌పూర్, హన్మకొండ. సంప్ర : 7981369597
AJW- 395971

WANTED
★ మా వెల్‌నెస్ సెంటర్‌లో పని చేయుటకు వాక్చాతుర్యం గల లేడి ఆఫీసర్ ఇంచార్జ్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఎలాంటి అర్హత అవసరం లేదు. అమృత థియేటర్ దగ్గర హన్మకొండ, సంప్ర: 9063499966
AJW-395965

WANTED
★ Wanted Service Managers for HNK Branch, Qual : Degree / PG, Exp : Above 3 yrs any, Salary : 10,000 - 15,000/-. Cont : 8367676156
AJW- 395981

WANTED
★ కొత్తగా ప్రారంభమైన జిల్లాలలో మండలాలవారిగా Since (24)Y నుండి తెలంగాణలో రూపుమాపుతున్న HDCO ఆఫీస్‌నందు పర్మినెంట్ జాబ్ చేయుటకు స్త్రీ/పు కావలెను. 10th to డిగ్రీ, వ: 18 to 25, రూంఫ్రీ ఫీజులేదు. సంప్ర: 9866475249, 8639884499
AJW- 10976

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
9985406217
వరంగల్
9985406505
9985406150
జనగామ
9985406775
మహబూబాబాద్
9985408211
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

గోల్డ్ ఫైనాన్స్
★ బంగారం బ్యాంకులలో గాని ఏ ఇతర ఫైనాన్స్ సంస్థలలో గాని తాకట్టు లోనికి విడిపించి మేమె కొనబడును. సంప్రదించండి సెల్: 9550026206
AJW-405018

బాలాజీ ఫైనాన్స్
★ గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్స్, హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటర్న్స్, G.S.T. లైసెన్స్, పాన్ కార్డ్ చేయబడును. బాలాజి ఫైనాన్స్, వరంగల్. సెల్ : 9603070798, 8522825358
AJW-405011

RMR లోన్స్
★ పర్సనల్ లోన్స్, బిజినెస్‌లోన్స్, మార్టిగేజ్ లోన్స్ & హౌసింగ్ లోన్స్ ఇప్పించబడును. సంప్ర: 100 Ft రోడ్ శ్యామల గార్డెన్స్ ప్రక్కన హన్మకొండ. సంప్ర: 8464862112, 9642631451
AJW-395982

PLOT FOR SALE
★ HNK, 100 Ft రోడ్ (తులసి బార్ దగ్గర) Two Sides 30 Ft Road, LRS, Clear Title, 50 X 45, 245 yards square Corner ప్లాట్ అమ్మబడును. సంప్ర : 9700459171
AJW-395970

లేడిస్ హాస్టల్ అమ్మబడును
★ నర్సంపేటలో గల నెక్కొండ రోడ్‌లో మంచి రన్నింగ్ కండీషన్‌లో గల లేడిస్ హాస్టల్ అమ్మబడును. 30 Beds, 10 Member's కలరు పూర్తి వివరాలకు సంప్ర: 9885806174
AJW-395742

స్పెషల్ కంప్యూటర్ కోర్సులు
★ PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్ మొ॥ 12, 6 నెలల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt. (R) సర్టిఫికేట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, వీణా బజార్, చౌరస్తా, హన్మకొండ. 9346465292
AJW-5952

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్/డిగ్రీ
★ కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ, బి.టెక్, ఎమ్.టెక్, MBA, M.Phil, Ph.D పూర్తి Eligible for Govt & Private Jobs. C/o DSR College, HNK. Cell : 9346634381
AJW-10963

లెక్చరర్ ట్రైనింగ్
★ **లెక్చరర్స్‌కు శిక్షణ** :- నీట్, జెఇఇ, మెయిన్స్, లెక్చరర్స్‌కు & ఐఐటి ఫౌండేషన్ టీచర్స్ మరియు ప్రిన్సిపాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. **బలరాం:9885526890.** **facultypoint@gmail.com.**AJH-11522

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : తేది 01-07-2017 రోజు నుండి మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు GST అదనంగా చెల్లించవలెను.

ఓంకార్ మిని ఫంక్షన్ హాల్
★ ఓంకార్ మిని ఫంక్షన్‌హాల్ నందు అన్ని సౌకర్యాలతో A/C, Non A/C కలిగియున్న మిని ఫంక్షన్‌హాల్‌లో వివాహశుభకర్యాలకు, బర్తుడే ఫంక్షన్స్‌కి, మీటింగ్స్‌కి ఫంక్షన్‌హాల్ కలదు. సంప్ర: ఓంకార్ మిని ఫంక్షన్‌హాల్, సుబేదారి, HNK, DIG బంగ్లా. Cont: 9160355000
AJW-10948

TO - LET
★ # 1-7-1589 శ్రీనివాస నగర్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా డబుల్ బెడ్ రూమ్, కిచెన్, హాల్ 24గం॥లు నీటి వసతి 3rd Floor Rs: 5500/- కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9395561655, 9490157175
AJW-395699

SEXOLOGIST
★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099
AJW-5953

వాస్తు యోగి
★ వాస్తు జగతంలో అద్భుతాలను సృష్టించిన వాస్తు ఎనర్జి స్కానర్ & లేఖర్ యాంటినా ద్వారా వైజ్ఞానికంగా సరళ వాస్తు సలహాలను ఉచితంగా చెప్పబడును. సంప్ర॥ 8500967548
AJW-405014

CITY @ PEST CONTROL
★ చెదలు, బొద్దింకలు కొత్తగా కట్టబోయే బిల్డింగ్‌లకు ట్రీట్‌మెంట్ చేయబడును. Reg: No.1816. 15 సం॥ గ్యారంటీ సంప్ర: City@Pest Control. సెల్: 9246364485, 9542487565
AJW-214

అద్భుత అవకాశం
★ మొబైల్ నుండి ఔషధ మొక్కల గురించి Whats Up Face Book ను ఉపయోగిస్తు ఆదివారము మాత్రమే పని చేస్తు డబ్బు సంపాదించే అవకాశం ఇలాంటి అవకాశము వరంగల్‌లో మొదటిసారి వివరాలకు అమృత టాకీస్ లైన్ పోచమ్మ గుడి ఎదురుగా "అద్భుతం రహస్యం" అద్భుతం స్టోర్ గుడిబండల్ హన్మకొండ. సంప్ర: 7382333356
AJW-914

మేరి క్యాండిల్స్
★ మా వద్ద క్యాండిల్ తయారి శిక్షణ ఇవ్వబడును. And 100% బై బ్యాక్ సౌకర్యం కలదు. 250/- రుసుము వర్తించును. హోమ్‌నీడ్స్ తయారి శిక్షణ ఇవ్వబడును. Hnk సంప్ర: 8297263586, 8074135594
AJW-913

ఖాళీగా ఉన్నారా !
★ ఖాళీగా ఉన్నారా ! సంప్రదించండి పార్ట్ టైం/ఫుల్ టైం సంప్ర: K.R.M.S Reddy Complex, Hanamkonda, Cell: 9949125012, 9966737172
AJW-916

సినిమా ఛాన్స్
● 6 చిత్రాలు నిర్మించిన మా సంస్థ 7వ చిత్రం కొరకు నూతన నటీనటులు, క్యారక్టర్, ఆర్టిస్టులు, హీరో, హీరోయిన్, ఫ్రెండ్స్ కావలెను. ఇంట్రస్ట్ ఉన్నవారే కాల్ చేయండి ఫోన్: 7337099599 AJH-11879

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

రోడ్డుపై ఉన్న బోర్డుల తొలగింపు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్టేషన్ ఘన్‌పూర్ గాంధీ చౌరస్తా నుంచి రైల్వే గేటు వరకు ఉన్న రోడ్డులో ఇరువైపులా రోడ్డుపై ఉంచిన షాపుల బోర్డులను బుధవారం ఆర్‌అండ్‌బీ సిబ్బంది జేసీబీతో తొలగించారు. మట్టితో రోడ్డు మూసుకుపోవడంతో ఇరువైపులా మట్టిని తవ్వించారు. రోడ్డు మధ్య నుంచి 5 మీటర్ల చొప్పున బీటీ రోడ్డు ఉండేలా ఈ కార్యక్రమం చేపట్టారు. మూడు రోజుల క్రితమే సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది బోర్డులను ఈనెల 31 లోగా తొలగించాలని చాటింపు వేయించారు. అయినా ఎలాంటి స్పందన రాకపోవడంతో సిబ్బంది నేరుగా రంగంలోకి దిగారు. ఈ రోడ్డులో త్వరలో రోడ్డు వెడల్పు చేయనున్న నేపథ్యంలో బోర్డుల తొలగింపు కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది.

'మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం'

బచ్చన్నపేట: మండలకేంద్రంలోని గోపాల్‌నగర్‌కు చెందిన రమేష్ ఇటీవల మృతిచెందగా మృతుడి కుటుంబాన్ని బుధవారం ఎంపీపీ పస్తం మహేష్ పరామర్శించారు. ఈసందర్భంగా వారికి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వంతరపున రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బెడ బుడిగ జంగం యూత్ మండల అధ్యక్షుడు సిరిగిరి ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఖర్జూర మొక్కల పంపిణీ

పాలకుర్తి: మండలంలోని చెన్నూరు గ్రామంలోని గీతకార్మికులకు బుధవారం ఖర్జూర మొక్కలను పంపిణీ చేశామని ఎక్సైజ్ సీఐ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతకార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఆయన వెంట ఎస్సై పద్మ, సిబ్బంది శ్యాంప్రసాద్, రవిప్రసాద్, రాజేందర్, సొసైటీ సభ్యులు ఉన్నారు.

'యువ రైతులకే ప్రాధాన్యం'

చిలుపూర్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో చేపడుతున్న రైతు సమన్వయ సమితీల ఏర్పాటులో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల యువ రైతులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని టీఆర్‌ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బబ్బుల వంశీ తెలిపారు. బుధవారం మల్కాపూర్‌లో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. సమన్వయ సమితి సమావేశాలకు యువజన విభాగం కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కేయూకు మంచి భవిష్యత్ ఉంది..

● న్యాక్ బృందం చైర్మన్ ఎన్‌సీ గౌతం ● ఆసక్తికరంగా ఎగ్జిట్ సమావేశం



ఎగ్జిట్ సమావేశంలో మాట్లాడుతున్న న్యాక్ బృందం చైర్మన్ ఎన్‌సీ గౌతం

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్) : కాకతీయ విశ్వవిద్యాలయానికి మంచి భవిష్యత్ ఉందని, అయితే లోపాలను సరిదిద్దుకుంటూ దూసుకుపోవాలని న్యాక్ బృందం చైర్మన్, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోద్యయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఎన్‌సీ గౌతం చెప్పారు. కేయూలో గత రెండు రోజులుగా సేకరించిన సమాచారాన్ని న్యాక్ బృందం సభ్యులు మూడవ రోజు నివేదిక రూపంలో డ్రాఫ్టింగ్ చేశారు. అనంతరం సాయంత్రం సెనెట్ హాల్‌లో కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎగ్జిట్ సమావేశంలో గౌతం మాట్లాడారు. వెనుకబడిన ప్రాంతంలో ఉన్న కేయూ ఉన్నత విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని ప్రశంసించారు. లోపాలు సర్వసాధారణమే అయినప్పటికీ వాటిని అధిగమించాలనికోరారు. మూడు రోజుల పాటు యూనివర్సిటీలో అన్ని విభాగాలను పరిశీలించి నివేదికను రూపొందించామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వంటి సంస్థల నుంచి విరివిగా నిధులు ఇచ్చే దిశలో రికమెండేషన్ చేశామని చెప్పారు. నివేదిక ప్రతిని వీసీ ఆర్. సాయన్నకు అందజేశారు. న్యాక్ బృందం సభ్యులు కన్హయ్య అహుజ, ఏవీ సింగ్ మద్నావత్, హెచ్‌పీ పాంపడే, సంజీవ్‌పురి, వైకే గుప్తా సభ్యులుగా, కన్వీనర్‌గా గౌతం సన్యాల్ వేదిక మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె.పురుషోత్తం, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిపాలనాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కేయూలో ముగిసిన న్యాక్ బృందం పర్యటన

● హాస్టల్ వసతుల్లో తప్ప అన్నింటిలోనూ భేష్ ● 'ఎ' ప్లస్ గ్రేడ్ దక్కుతుందని వర్సిటీ అధికారుల నమ్మకం

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్) : కాకతీయ యూనివర్సిటీలో నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం పర్యటన బుధవారం ముగిసింది. బృందం కన్వీనర్ ఎన్‌సీ గౌతం నేతృత్వంలో ఈ నెల 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు వర్సిటీలోని వివిధ విభాగాలను పరిశీలించారు. బృందంలో కన్హయ్య అహుజ, ఏవీసింగ్ మద్నావత్, హెచ్‌పీ పాంపడే, సంజీవ్‌పురి, వైకేగుప్తా సభ్యులుగా ఉన్నారు. వీరు క్యాంపస్‌లోని అన్ని విభాగాలను నిశితంగా పరిశీలించి వివరాలు సేకరించారు. ప్రగతి, సౌకర్యాలపై ఆరా తీశారు. అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు. కాగా, క్యాంపస్‌లో అధ్యాపకులకు, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులపై న్యాక్ బృందం సంతృప్తి వ్యక్తపర్చినట్టు సమాచారం. అయితే యూనివర్సిటీలో విద్యార్థులకు సంబంధించి రెండు అంశాలపై న్యాక్ అధికారులు పెదవి విరిచినట్లు తెలిసింది. హాస్టళ్లలో సరిపడా వసతులు లేకుండా ఇంతమంది విద్యార్థులను ఎలా కేటాయించారని ప్రశ్నించినట్టు తెలి సింది. అలాగే క్రీడా విభాగంలో మూమెంట్ రిజిస్టర్‌పై ఆరా తీసినట్టు తెలిసింది.



న్యాక్ రిపోర్టును వీసీ సాయన్నకు అందజేస్తున్న ఎన్‌సీ గౌతం, ఇతర బాధ్యులు

చిన్న స్థాయి లోపాలున్నప్పటికీ కేయూ న్యాక్ 'ఎ' ప్లస్ గ్రేడ్ సాధిస్తుందని వర్సిటీ అధికారులు భరోసా వ్యక్తం చేస్తున్నారు. అత్యున్నత గ్రేడ్ సాధించినట్లయితే వర్సిటీకి పెద్ద మొత్తంలో యూజీసీ, రూసా, ఇతర ఏజెన్సీల నుంచి నిధులు అందుతాయి. ఒక సారి గ్రేడ్ వస్తే అది ఆరేళ్ల పాటు కొనసాగుతుంది.

ఖాళీ అధ్యాపకులే సమస్య..

కేయూలో ప్రతి డిపార్టుమెంట్‌లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి అధ్యాపకులతో పాటు కాంట్రాక్టు అధ్యాపకుల వివరాలను కమిటీ తన నివేదికలో పొందుపర్చింది. గ్రేడ్ ఇవ్వడంలో అధ్యాపకుల సంఖ్యను కుడా బేరీజు వేయనున్నారు.

వర్సిటీలో కొంతకాలంగా నియామకాలు లేకపోవడం వల్ల విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా అధ్యాపకులు లేరని తెలింది. నెల రోజుల్లో కేయూకు ఏ స్థాయి గ్రేడ్ వస్తుందో తెలియనుంది.



భూపాలపల్లిలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గణనాథుడికి 101 రకాల ప్రసాదాలను భక్తులు నైవేద్యంగా సమర్పించారు. - ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

బొగత వద్ద 'సరోవరం' సినిమా షూటింగ్

వాజేడు(జయశంకర్ జిల్లా) : తెలంగాణ నయాగార అయిన మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం వద్ద రోజు రోజుకూ సినిమా షూటింగ్‌ల సందడి పెరిగిపోతోంది. బుధవారం శ్రీలత సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న సరోవరం చిత్రంలోని ఓ పాటను జలపాతం వద్ద నటీనటులపై చిత్రీకరించారు. ఇప్పటికే 90శాతం నిర్మాణం పూర్తయిన ఈ సినిమాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు దర్శకుడు యడవల్లి సురేష్ తెలిపారు. ఈ చిత్రంలో ఛత్రపతి ఫేం శేఖర్ ఒక కీలకమైన రోల్ చేస్తున్నట్లు తెలిపారు. సరోవరం అనే గ్రామంలో జరిగిన యదార్థ సంఘటనను ఆధారంగా తీసుకుని సినిమా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, గౌతమ్‌రాజ్, ఫణి, ముఖ్యనటులు నటిస్తుండగా సంగీతం సుమన్‌కశ్యప్, నృత్య దర్శకురాలిగా ప్రేమలత, నిర్మాతగా శ్రీలత వ్యవహరిస్తున్నారు. భవిష్యత్‌లో పెద్ద సినిమాల షూటింగ్ ఇక్కడే నిర్వహించే అవకాశాలు ఉన్నాయని చిత్రబృందం భావించింది. జలపాతం వద్దకు ఛత్రపతి ఫేం శేఖర్ వచ్చిన విషయాన్ని తెలుసుకున్న అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు.



జలపాతం వద్ద సినిమా చిత్రీకరణ దృశ్యం

'ములుగు అరణ్యం విప్లవోద్యమానికి కేంద్ర బిందువు'



సభలో మాట్లాడుతున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యురాలు టాన్యా

ములుగు(జయశంకర్ జిల్లా) : గోదావరి పరీవాహక ప్రాంతానికి 1969లో చంద్ర పుల్లారెడ్డి రాకతో ములుగు ప్రాంత అరణ్యం విప్లవోద్యమానికి కేంద్ర బిందువుగా మారిందని, ఆయన నిర్మించిన పోరాటం నేటికీ ఆచరణీయమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యురాలు టాన్యా అన్నారు. చంద్ర పుల్లారెడ్డి శతజయంతి సభ ములుగులోని డీఎల్‌ఆర్ గార్డెన్స్‌లో బుధవారం పార్టీ డివిజన్ కార్యదర్శి నున్న అప్పారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న టాన్యా మాట్లాడుతూ 1968లో ఆంధ్రా విప్లవకారుల సమన్వయ కమిటీ పిలుపు మేరకు ములుగు అటవీ ప్రాంతానికి వచ్చిన పుల్లారెడ్డి వృద్ధాప్యాన్ని కూడా లెక్కచేయకుండా ఛత్తీస్‌ఘడ్ ప్రాంతం వరకు కలియదిరిగి ఉద్యమాన్ని నిర్మించారన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, నాయకులు రాజన్న, రాజేందర్, కృష్ణ, దయాకర్, ప్రతాప్‌రెడ్డి, టి.రాజు, తిరుపతి, సారంగం, సమ్మయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

కేంద్రం మెడలు వంచైనా పాత పెన్షన్‌ను సాధించుకుంటాం

● టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి ● ఎంజీఎం కూడలి నుంచి కలెక్టరేట్ కీర్తి స్థూపం వరకు భారీ ర్యాలీ

సుబేదారి : కేంద్రం మెడలు వంచైనా పాత పెన్షన్ విధానాన్ని సాధించుకుంటామని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్ రెడ్డి అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సెంటర్ నుంచి హన్మకొండ సుబేదారిలోని కలెక్టరేట్ ముందు ఉన్న అమరుల కీర్తి స్థూపం వరకు 2 వేల మందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జేఏసీ జిల్లా అధ్యక్షుడు పరిటాల సుబ్బారావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా కీర్తి స్థూపం ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో కారం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణను పోరాడి సాధించుకున్న మాదిరిగానే సీపీఎస్‌ను రద్దుచేసే వరకు ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. సీపీఎస్ అంతమే మా పంతం అన్నారు. ఉద్యోగుల మెడపై కత్తి వేలాడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఉద్యోగులు పోరుబాట పట్టారన్నారు. ఇప్పటికే వివిధసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. సీపీఎస్ రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు టీఎన్జీవోస్ యూనియన్ పెద్ద పాత్ర పోషిస్తుందన్నారు. అదేవిధంగా ఉద్యోగుల సమస్యల సాధనకు యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి సీపీఎస్ రద్దు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు కోలా రాజేష్‌కుమార్‌గౌడ్, గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, జనరల్ సెక్రెటరీ రత్నవీరాచారి, రెవెన్యూ సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్, సిటీ అధ్యక్షుడు రాంకిషన్, పుల్లూరు వేణుగోపాల్, ఫసలొద్దీన్, రాంనాయక్, సోమయ్య, నర్సింగ్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు నగరంలో ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.

కేటీపీపీలో రెండో రోజూ కొనసాగిన రిలే దీక్షలు



చెల్పూర్‌లోని కేటీపీపీ ఎదుట చేపట్టిన రిలే దీక్షల్లో కుర్చున్న రాష్ట్ర నాయకులు

గణపురం(జయశంకర్ జిల్లా) : కేటీపీపీలోని ఇంజనీర్ల డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు హెచ్చరించారు.గణపురం మండలం చెల్పూర్‌లోని కేటీపీపీలో తెలంగాణస్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయా అసోసియేషన్ల నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉద్యోగులను ఎట్టి పరిస్థితుల్లో విధుల్లోకి తీసుకోవద్దన్నారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చిన పదోన్నతులను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, సంతోష్, నరేష్, రామకృష్ణ, చంద్రశేఖర్, సుజిత్, తిరుపతి దీక్షలో కూర్చోగా కేటీపీపీ ఇంజనీర్లు సంఘీభావం తెలిపారు.

భట్టి వ్యాఖ్యలు పెద్ద జోక్

● కాంగ్రెస్‌లో మిగిలిన నేతలను కాపాడుకునే ప్రయత్నం ● టీఆర్‌ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రావు

హన్మకొండ టౌన్ : టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క వ్యాఖ్యలు దశాబ్ద కాలంలోనే పెద్ద జోక్ అని టీఆర్‌ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. హన్మకొండలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్‌ను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్‌లో మిగిలిన నేతలు గోడ దూకకుండా భట్టి విక్రమార్క ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతల్లో ఐఖ్యత, సరైన నాయకత్వం లేదని, అటువంటి పార్టీలోకి ఇతర పార్టీల వారు వస్తారని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ నేతలు పార్టీ మారకుండా కాపాడుకునేందుకు టీఆర్‌ఎస్‌లో గందరగోళంసృష్టించే ప్రయత్నం చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 45సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో నిర్వీర్యం చేసిందని రవీందర్‌రావు విమర్శించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ పొంతలేని ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు. దోచుకోవడం.. దాచుకోవడం కాంగ్రెస్ నైజమని ధ్వజమెత్తారు. రికార్డులను పకడ్బందీ చేయడానికి, భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ సర్వేను ప్రభుత్వం చేపట్టిందని రవీందర్‌రావు తెలిపారు. పార్టీ రైతు విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై కాంగ్రెస్, టీడీపీ విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. టీడీపీ హయాంలో కర్షక పరిషత్‌లు, కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ కమిటీలు వేసిన విషయం మరువరాదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు జన్ను జఖార్య, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎడవెల్లి కృష్ణారెడ్డి, కోల జనార్ధన్, కత్తరపల్లి దామోదర్, చిర్ర రాజు, లలితా యాదవ్, హరి రమాదేవి, పద్మ, రహీమున్నీస తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

చర్లలో బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు- మృతులు సూరవీడు వాసులు



ఎదిరగుట్టల మూలమలుపు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన శివ, లక్ష్మణ్‌రావు

వెంకటాపురం(నూగూరు)(జయశంకర్ జిల్లా) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల మండల పరిధిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటాపురం మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో మండలంలోని సూరవీడుకు చెందిన టెక్యం శివ(26),ముక్కర లక్ష్మణ్‌రావు (48) అక్కడికక్కడే మృతి చెందారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... వెంకటాపురం నుంచి భద్రాచలంవైపునకు వస్తున్న ఆర్టీసీ బస్సు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని ఎదిరగుట్టల మూలమలుపు వద్దకు చేరుకుంది. ఈ క్రమంలో చర్ల గ్రామం నుంచి వెంకటాపురం వైపునకు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వెంకటాపురం మండలం సూరవీడు గ్రామానికి చెందిన టెక్యం శివ, ముక్కర లక్ష్మణ్‌రావు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. కాగా, శివకు భార్య, రెండేళ్ల కుమార్తె, లక్ష్మణ్‌రావుకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తె ఉన్నారు. దీంతో సూరవీడు గ్రామంలోని ఆయా కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర కృషి

● వచ్చే నెల 16, 17 తేదీల్లో గ్రామీణ జర్నలిస్టులకు శిక్షణ ● మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న అల్లం నారాయణ

సుబేదారి (హన్మకొండ) : మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహస్తున్నామని రాష్ట్ర మీడియా అకాడమీచైర్మన్ అల్లం నారాయణ అన్నారు. సెప్టెంబర్ 16, 17 తేదీల్లో హన్మకొండలోని నందనగార్డెన్స్‌లో గ్రామీణ జర్నలిస్టులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం, హన్మకొండలోని సర్క్యూట్ గెస్ట్‌హౌస్‌లో మీడియా సమావేశంలో అల్లం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి రూ.60కోట్ల నిధులు ఉన్నాయని, ఈ నిధి రూ.100కోట్లకు చేరితే ప్రతి జర్నలిస్టుకు పెన్షన్ సౌకర్యం అందేలా కృషి చేస్తానన్నారు.

హెల్త్‌కార్డుల జారీప్రక్రియ మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతుందని అల్లం నారాయణ తెలిపారు. జర్నలిస్టులందరి దీర్ఘకాలిక సమస్య అయిన ఇళ్లస్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల విషయంలో త్వరలోనే ప్రకటన వెలువడుతుందన్నారు. ఇచ్చినమాట ప్రకారం డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇచ్చామన్నారు. ఇళ్లస్థలాల విషయంలో వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. అక్రిడేషన్లు లేని జర్నలిస్టులందరికి హెల్త్‌కార్డులు ఇస్తామన్నారు. పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరై శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని అన్నారు.

టీయూడబ్ల్యూజే ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుంటిపెల్లి వెంకట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మారుతిసాగర్,ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, బీఆర్. లెనిన్, రాష్ట్ర నేతలు పిన్నా శివకుమార్, పీవీ కొండల్‌రావు, ఎస్.శంకర్‌రావు, ఎన్ఎస్.రావు, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తడక రాజనారాయణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, ప్రధాన కార్యదర్శి దుంపల పవన్, జిల్లా కోశాధికారి వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణీత్‌తేజ్‌కు విజయవంతంగా శస్త్ర చికిత్స

బ్లూలైన్ ఆస్పత్రి వర్గాలకు రూ.80వేల చెక్కు అందజేత

రాష్ట్ర శిశు సంక్షేమ డైరెక్టర్‌కు మూడో రోజు నివేదిక

ఆస్పత్రిలోనే పర్యవేక్షిస్తున్న జిల్లా శిశు సంక్షేమాధికారి

దంతాలపల్లి(మహబూబాబాద్ జిల్లా) : దంతాలపల్లి మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల ఎస్సీ కాలనీ రెండో అంగన్‌వాడీ సెంటర్‌లో ఈ నెల 28వ తేదీన వేడి పాల గిన్నెలో పడి తీవ్రంగా గాయపడిన ప్రణీత్‌తేజ్‌కు బుధవారం హన్మకొండలోని బ్లూలైన్ ఆస్పత్రి వైద్యులు కొలాజన్ శస్త్ర చికిత్స చేశారు. ప్రణీత్‌తేజ్ అంగన్‌వాడీ సెంటర్‌లో ఆడుతున్న క్రమంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తీవ్రగాయాలపాలైన విషయం తెలిసిందే. బాలుడికి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్రబోయి స్పందించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన ఘటనపై బాధ్యులను తొలగించేందుకు ఆదేశాలుజారీ చేస్తూ మెరుగైన వైద్యం కోసం ఎంతైనా ఖర్చును భరిస్తామని ప్రకటించడంతో మంగళవారం నుంచి ప్రణీత్‌తేజ్‌కు బ్లూలైన్ ఆస్పత్రిలో వైద్యులు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారు. బుధవారం నిర్వహించిన కొలాజన్ శస్త్రచికిత్స కోసం వైద్యులు ముందస్తుగా డిపాజిట్ కోరడంతో రూ.80వేల చెక్కును అందించినట్టు మహబూబాబాద్ జిల్లా శిశు సంక్షేమాధికారి స్వర్ణలత లేనినా, ఉమ్మడి జిల్లా ఆర్జేడీ రాములు, సీడీపీవో శిరీషలు తెలిపారు.

బాలుడి ఆరోగ్యంపై సమీక్షిస్తున్న అధికారులు

ప్రణీత్‌తేజ్ ఆరోగ్యంపై 24 గంటల పాటు సంబంధిత శిశు సంక్షేమ శాక అధికారులు ఆస్పత్రిలో ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్నారు. సోమవారం నుంచి బుధవారం వరకు శిశు సంక్షేమాధికారి స్వర్ణలత లేనినా, ఉమ్మడి జిల్లా ఆర్జేడీ రాములు, మహబూబాబాద్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ చింతల భారతిరెడ్డి, వరంగల్ జిల్లా ఆర్గనైజర్ కమరున్నీసాబేగం, సీడీపీవో శిరీష, జిల్లా బాలల రక్షణ అధికారి ప్రవీణ్‌కుమార్ తదితరులు బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.



ఆస్పత్రిలో ప్రణీత్‌తేజ్‌తో మాట్లాడుతూన్న ఆర్జేడీ రాములు, లెనినా

సీపీఎస్ రద్దయ్యేవరకు ఉద్యమం ఆగదు

● సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులందరూ తరలిరావాలి
● టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు ముశిని వేణుగోపాల్

జనగామ ఎడ్యుకేషన్: ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసేంతవరకు ఉద్యమాలు ఆపేదిలేదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ముశిని వేణుగోపాల్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వివేకానంద సేవాసమితి కార్యాలయంలో టీపీయూఎస్ ప్రధాన కార్యదర్శి పంచాక్షరి అధ్యక్షత జరిగిన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలయ్యేంతవరకు ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం సీపీఎస్ రద్దుకోసం టీపీయూఎస్ ప్రకటించిన వివిధ తీర్మానాలు ప్రవేశపెట్టారు. సెప్టెంబర్ 1న సీపీయూఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టాలని, స్వచ్ఛందంగా జిల్లా కేంద్రానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మనోజ్ కుమార్, నరహరి, నరేందర్, సీపీఎల్ఎన్‌రెడ్డి, కోటి, రమేష్, మల్లారెడ్డి, మహేందర్, మురళి, చిక్కుడు మహేందర్, తిరుపతిరెడ్డి, ఆచార్యులు, దిలీప్, భూపాల్‌రెడ్డి, సిద్ధులు, యాదగిరి, పెద్దన్న, లలిత, తదితరులు పాల్గొన్నారు.

చీకటి దినంగా పరిగణించాలి: టీసీపీఈఏ

సెప్టెంబర్ 1ని చీకటి దినంగా పరిగణించాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేమిడి భాస్కర్ బుధవారం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఆసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన పెన్షన్ విధానాన్ని 2004 సెప్టెంబర్ 1న రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని, అందువల్ల ఆరోజును ఉద్యోగులు చీకటి దినంగా పరిగణించాలని అన్నారు. సీపీఎస్ పెన్షన్ విధానం ద్వారా షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి ఉద్యోగులకు కుటుంబ భద్రత లేకుండా చేస్తోందన్నారు. పాతపెన్షన్ విధానాన్ని కోరుతూ సెప్టెంబర్ 1న రైల్వేస్టేషన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, లింగయ్య, గూడెల్లి రాజు, గిరిగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలోని టీఎస్ఆర్టీసీ డిపోలో బుధవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి పలు గ్రామాల ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించింది. డీఎం బి.శ్రీనివాస్‌రావు డయల్ యువర్ డీఎం ఫోన్‌కాల్స్‌కు స్పందించారు. నర్మెట మండలం అమ్మాపురం- నర్మెట మధ్య ఉదయం ఒక బస్సు నడిపించాలని, జిల్లా కేంద్రం నుంచి యాదగిరిగుట్ట, వేములవాడలకు బస్సులు నడిపించాలని, జనగామ డిపోకు వజ్ర బస్సులు తెప్పించాలని, సికింద్రాబాద్‌కు నడిపించే నాన్‌స్టాప్ బస్సుల సంఖ్య పెంచాలని, కొడకండ్ల నుంచి వరంగల్, సూర్యాపేటలకు బస్సు సర్వీస్‌లు నడిపించాలని, కుందారం- పాలకుర్తి రూట్‌లో బస్సు సర్వీస్‌లు పెంచాలని పలువురు ఫోన్ చేశారు. ప్రయాణికుల విజ్ఞప్తుల మేరకు తగు చర్యలు చేపడుతామని డీఎం శ్రీనివాసరావు తెలిపారు.

టీజీవీపీ జిల్లా అధ్యక్షుడిగా బండి రాకేష్



జనగామ ఎడ్యుకేషన్: తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) జిల్లా అధ్యక్షుడిగా బండి రాకేష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ప్రశాంత్ తెలిపారు. రాకేష్ 4 సంవత్సరాలుగా టీజీవీపీలో క్రియాశీలకంగా పనిచేసినందుకుగాను ఈ పదవి అప్పగించామని, సోమవారం ఉస్మానియా యునివర్సిటీలో జరిగిన సమావేశంలో రాకేష్‌ను ఎన్నుకున్నామని తెలిపారు.

రైతు సంక్షేమం కోసమే సమితులు

● గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి



నష్కల్‌లో జరిగిన రైతు సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

చిలుపూర్ : రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం గ్రామ రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల, వెంకటాద్రిపేట, నష్కల్, రాజవరం గ్రామాల్లో బుధవారం టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ రైతు సమన్వయ సమితి సమావేశాలకు పార్టీ మండలాధ్యక్షుడు పోలేపల్లి రంజిత్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి భూసర్వేను విజయవంతం చేయడంతో పాటు అపరిష్కృత భూ సమస్యల పరిష్కారం, రైతులకు పెట్టుబడి రూపంలో ఎకరాకు అందించే ఎనిమిది వేల రూపాయలు, తదితర ప్రోత్సాహకాలను రైతులు పొందే విధంగా చర్యలు చేపట్టడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనంతరం గ్రామంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు సూచించిన ప్రకారం కమిటీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్య సుధాకర్ నాయక్, తాళ్ళపల్లి సమ్మయ్య, రాధిక రాములు, బత్తుల వినోద సూర్యనారాయణ, ఎంపీపీ వంగాల జగన్మోహన్‌రెడ్డి, జెడ్‌పీటీసీ స్వామి నాయక్, ఎంపీటీసీలు తాళ్ళపల్లి సంపత్‌కుమార్, ఎడ్ల నీల శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి పాగాల సంపత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు గడ్డమీది వెంకటస్వామి, చిలుపూర్ ఆలయ చైర్మన్ మూల నాగరాజు, నాయకులు మామిడాల లింగారెడ్డి, జనగాం యాదగిరి, ఇల్లందుల సుదర్శన్, రాజన్‌బాబు, నీల రాజు, తాళ్ళపల్లి జగన్నాథం, దేవాలయ డైరెక్టర్ గజ్జెల దామోదర్, పాశం దాను, భూక్య గోపి, ఇల్లందుల వెంకటస్వామి, గంగారపు రాజు, ఎడ్ల మల్లయ్య, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నాయకులతో సమితుల ఏర్పాటు సరికాదు: కాంగ్రెస్



చిన్నపెండ్యాలలో టీఆర్ఎస్ నాయకులతో గొడవపడుతున్న విపక్షాలు

చిలుపూర్ : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైతు సంఘాలు ఏకపక్షంగా జరగడంతో పాటు, టీఆర్ఎస్ కార్యకర్తలను మాత్రమే ఎంపిక చేస్తూ అధికార పార్టీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డమీది సురేష్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి తాళ్ళపల్లి ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో నిర్వహించిన గ్రామ రైతు సమన్వయ సమితి సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ రైతు సంఘం సభ్యుల ఎంపిక విషయంలో ఏకపక్ష నిర్ణయం తీసుకున్న అధికార పార్టీ నాయకులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న రైతు సమన్వయ సమితుల ఏర్పాటులో ఇష్టారాజ్యంగా వ్యవహరించడం అధికార పార్టీ నాయకులకు తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి అన్ని వర్గాల రైతులకు రైతు కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెండ్యాల ఉపేందర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు యాదవరెడ్డి, రాజిరెడ్డి, తాళ్ళపల్లి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయాలి'



పని చేయని ఫీల్డ్ అసిస్టెంట్‌లను మందలిస్తున్న దృశ్యం

గుండాల: ఫీల్డ్ అసిస్టెంట్‌లు బాధ్యతాయుతంగా పనిచేయాలని, లేదంటే శాఖా పరమైన చర్యలు తప్పవని డీఆర్‌డీవో జయచంద్రారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్‌లను హెచ్చరించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూలీలకు పనిదినాలు కల్పించడంలో ఎఫ్ఏలు విఫలమవుతున్నారని అన్నారు. మండలంలో 20 మంది ఎఫ్ఏలకు 10 మంది మాత్రమే సక్రమంగా పనిచేస్తున్నారని, మిగతా వారుకూడా పద్ధతి మార్చుకోవాలని అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ మొక్కలు నాటేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

కూలీలకు 100 రోజుల పని కల్పించాలని ఆదేశించారు. ఇంటింటికీ తిరిగి కూలీల ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా, టెలిఫోన్ నెంబర్‌ను సేకరించాలని, బ్యాంకు ఖాతా లేని వారికి ఖాతా తెరిపించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ సంపత్‌రావు, ఏపీవో పరశురాములు, టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు మెరుగైన సేవలు అందిస్తాం

● జనగామ మార్కెట్ చైర్‌పర్సన్ బండ పద్మ



మార్కెట్ చైర్‌పర్సన్ పద్మ

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలోని స్పెషల్ గ్రేడ్ మార్కెట్ యార్డ్‌లో ఇద్దరు ఎమ్మెల్యేల సహకారంతో రైతన్నలకు అండగా నిలిచి అన్ని విధాల సహకారం అందిస్తామని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బండ పద్మ యాదగిరిరెడ్డి తెలిపారు. జనగామ మార్కెట్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. మార్కెట్‌లో ఇప్పటికే పలు సౌకర్యాలు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. మార్కెట్‌లో రైతు విశ్రాంతి భవనం, ఆధునిక కవర్ షెడ్‌లు, ఆన్‌లైన్ కొనుగోళ్లు లాంటి సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులు చేశామన్నారు. ఎమ్మెల్యేల సహకారంతో 'సద్దిమూట' పథకం కూడా త్వరలో అమలు చేస్తామన్నారు. త్వరలో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్ కొనుగోళ్లలో రైతన్నలకు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు.

'పోతన పద్యాలను ప్రతీ విద్యార్థి నేర్చుకోవాలి'



బమ్మెరలో పోతన జయంతి సభలో మాట్లాడుతున్న రంగాచార్య

పాలకుర్తి: ప్రతీ విద్యార్థి పోతన రాసిన పద్యాలను నేర్చుకోవాలని విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ వజ్జల రంగాచార్య సూచించారు. బుధవారం బమ్మెర జడ్పీఉన్నత పాఠశాలలో పోతన జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సోమనాథ కళాపీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ రంగాచార్య హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం బమ్మెర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి రూ. 7.50 కోట్లు నిధులను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. పోతన నడియాడిన ప్రాంతం అభివృద్ధి చెందడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. పోతన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పోతన పద్యాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పీఠం అధ్యక్షురాలు రాపోలు శోభారాణి, కోశాధికారి ఇమ్మడి దామోదర్, హెచ్ఎం సూరం లక్ష్మీ, ఉపాధ్యాయులు జి.కుమారస్వామి, ఎ.శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు సంపూర్ణ మద్దతు

● టీఎస్ పీఆర్టీయూ మండలాధ్యక్షుడు కోమల్‌రెడ్డి

చిలుపూర్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు పరచడంతో పాటు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన ఉపాధ్యాయ సంఘాలు తలపెట్టిన సామూహిక సెలవు కార్యక్రమానికి టీఎస్ పీఆర్టీయూ సంఘం తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని సంఘం మండలాధ్యక్షుడు దండ కోమల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఎస్ విధానంపై చేసే ప్రతీ ఉద్యమంలో పీఆర్టీయూ ముందుంటుందని, గతంలో సీపీఎస్ రద్దు విషయంలో ఢిల్లీలో చేపట్టిన ర్యాలీ చేపట్టిన విషయాన్ని ఉద్యోగులు గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌కుమార్, రఘు, సుజాత, జిల్లా బాధ్యులు రాంచంద్రారెడ్డి, దేవేందర్‌రెడ్డి, పుష్పలత, లక్ష్మన్‌బాబు, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యమే 'ఆసరా'గా కొందరు అనర్హులూ ప్రతినెలా ఠంచనుగా పింఛను అందుకుంటున్నారు. పేరు, వయసు, స్థానికత ఇలా ఎన్నెన్నో తప్పుడు వివరాలను సమర్పించి కొందరు పెన్షన్ డబ్బులు తీసుకుంటున్నారు. ఇంకొందరు కాలం చేసిన తమ పెద్దల పేరిట ప్రతినెలా నిర్భయంగా పింఛను మొత్తం అందుకొంటున్నట్లు తెలుస్తోంది. పండుటాకులకు చేయూతగా నిలిచే ఆసరా పథకానికి బూజులా పట్టుకున్న వ్యవహారాల సంగతి తేల్చాల్సిన అధికారగణం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న వైనంపై కథనమిది.



అనర్హులకు ఆసరా!

జిల్లాలవారీగా పింఛన్‌దారులు

వరంగల్ అర్బన్	1,09,860
జనగామ	79,062
జయశంకర్	89619
మహబూబాబాద్	1,01,928
వరంగల్ రూరల్	95403

- అర్హతలు లేనివారూ ఆసరా పింఛన్లు అందుకుంటున్న వైనం
- అనర్హులు, చనిపోయిన పెన్షన్‌దారుల గుర్తింపులో వైఫల్యం
- మూడు నెలలకోసారి క్షేత్రస్థాయి పరిశీలనలు జరగని వైనం
- అమలుకు నోచుకోని జీవో నంబర్ 17

కలెక్టరేట్(వరంగల్ అర్బన్ జిల్లా)

"ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతీ మూడునెలలకు ఆసరా లబ్ధిదారుల స్థితిగతులపై క్షేత్రస్థాయి నుంచి వివరాలు సేకరించాలి.. అప్పుడే అర్హులకే పింఛన్లు అందుతాయి. చనిపోయిన పెన్షన్‌దారుల పేర్లు తొలగించేందుకు.. అనర్హులను గుర్తించేందుకు ఇదొక్కటే మార్గం" అని చెబుతోంది జీవో నెంబర్ 17. ఇది పచ్చినిజం. ఈ జీవో సూచించిన విధంగా అధికారులు నడుచుకుంటే అర్హులైన మరెంతో మంది కొత్తవారికి పింఛన్లు అందించేందుకు బాటలు పడతాయి. ఇదంతా జరగాలంటే చొరవచూపాల్సింది అధికారులే.

14 నెలలుగా పత్తాలేని తనిఖీలు..

2016 జూన్‌లో ఆసరా లబ్ధిదారుల నుంచి వేలిముద్రలు సేకరించడం, లైవ్ సర్టిఫికెట్లు తీసుకోవడం ద్వారా వడపోత కార్యక్రమం జరిగింది. అప్పుడు సుమారు 65 వేల మందిని అనర్హులు, మరణించిన వారిగా గుర్తించారు. గత 14నెలలుగా ఆసరాపై ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడంతో అనర్హులు, మరణించిన వారి సంఖ్య అధికంగానే ఉంటుందని డీఆర్‌డీవో అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం వరంగల్ ఉమ్మడి జిల్లాలో డైరెక్ట్ బెనిఫీషియరీ ట్రాన్స్‌ఫర్(డీవోబి), పోస్టాఫీస్ ద్వారా ఆసరా పింఛన్ల పంపిణీ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పోస్టాఫీసుల ద్వారా పంపిణీ జరుగుతుండగా గ్రేటర్ వరంగల్, నర్సంపేట, జనగామ, భూపాలపల్లి, పరకాల, మహబూబాబాద్ వంటి మున్సిపాలిటీల్లో డీవోబీ ద్వారా ఆసరా చెల్లింపులు జరుగుతున్నాయి.

చనిపోయిన వారి పేరిటా..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 4,75,872మంది ఆసరా లబ్ధిదారులు ఉంటే ఇందులో 60శాతం మందికి లబ్ధిదారులు బ్యాంక్‌ల ద్వారానే ఆసరా డబ్బులు పొందుతున్నారు. ఇలా బ్యాంక్‌ల ద్వారా తీసుకుంటున్న లబ్ధిదారులు మరణించినప్పటికి ఏటీఎంల ద్వారా వారి కుటుంబ సభ్యులు ఆసరా పింఛన్లు తీసుకుంటున్నారని అధికారులు అంటున్నారు. ప్రతీ మూడు నెలలకు తనిఖీని నిర్వహించాలని తాము ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సూచిస్తున్నప్పటికి పట్టించుకోవడం లేదని డీఆర్‌డీవో అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత రెండు నెలలుగా దరఖాస్తు చేసుకున్న 559మంది ఆసరా లబ్ధిదారుల దరఖాస్తులపై తనిఖీలు నిర్వహించగా ఆరుగురు మరణించారని, 51మంది అనర్హులని విచారణ అధికారులు తేల్చారు. ఇలా ఆసరా పొందుతున్న వారిలో లేకపోరని అధికారులు భావిస్తున్నారు. ఆసరా ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, బీడి వర్కర్లు, ఒంటి మహిళలు, ఇతరులకు రూ. 1000 నుంచి రూ. 1500 వరకు ప్రభుత్వం అందిస్తోంది.

మూడు రకాల వారిని గుర్తించాలి..

గ్రామ స్థాయిలో కంటే పట్టణాల్లోనే ఎక్కువ అనర్హులు ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. డైరెక్ట్ బ్యాంక్ ద్వారా ఆసరా పింఛన్ పొందుతున్న వారు మొత్తం పట్టణ ప్రాంతాల్లోనే ఉన్నారు. అధికారుల తనిఖీల్లో చనిపోయిన వారు, అనర్హులు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారికి గుర్తించాల్సి ఉంటుంది.

పోస్టాఫీసుల ద్వారా పంపిణీ యోచన?

ఆసరాలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పోస్టాఫీసుల ద్వారా ఆసరా పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. పోస్టాఫీసుల ద్వారా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఆసరా పింఛన్ డబ్బుల పంపిణీ జరుగుతోంది. ఈ విధానంలో లబ్ధిదారులు వెళ్ళే వేలిముద్ర వేస్తే తప్ప పింఛన్ పొందలేరు. వరుసగా మూడు నెలల పాటు లబ్ధిదారులు పింఛన్ తీసుకోకుంటే దానికదే పింఛన్ తొలగిపోతోంది. ఇదే విధానం అన్ని చోట్ల అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా అధికారులు తనిఖీలు నిర్వహించి అనర్హులను గుర్తించి అర్హులకు 'ఆసరా' అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

- జాతర నిధుల మంజూరులో సర్కారు జాప్యం
- రెండు నెలల క్రితమే రూ.104.58కోట్లతో ప్రతిపాదనలు
- నిధులు అందక అభివృద్ధి పనులు చేయించలేకపోతున్న వైనం
- శబరిమలై తరహాలో అభివృద్ధికి ప్రణాళికలు
- సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నా.. ఫలితం సున్నా



మేడారం నిధులకు జాగారం

నిధుల ప్రతిపాదనలు(రూ.కోట్లలో..)

శాఖ	వచ్చే జాతరకు	గత జాతరలో
రహదారులు, భవనాలు	28.70	28.10
ఆర్‌డబ్ల్యూఎస్, శానిటేషన్	24.08	21.75
పోలీసు శాఖ	13.42	4.57
నీటిపారుదల శాఖ	3.49	19.98
విద్యుత్ శాఖ	4.07	3.68
పంచాయతీరాజ్	4.00	12.15
రెవెన్యూ శాఖ	3.32	1.60
దేవాదాయ శాఖ	3.10	2.20
ఆర్టీసీ	2.48	1.92
జిల్లా పంచాయతీ శాఖ	2.40	12.15
వైద్య, ఆరోగ్య శాఖ	1.40	1.15
ఐటీడీఏ(గిరిజన సంక్షేమం)	0.30	2.90
ఇతర శాఖలు	9.82	----

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

శబరిమలై తరహాలో మేడారం జాతరలో శాశ్వ త అభివృద్ధి చేపడతామంటూ అధికారుల హడావుడి... శబరిమలై వెళ్లి అక్కడి ఏర్పాట్లను పరిశీలించి మేడారంలోనూ అమలు చేయాలని నిర్ణ యం... ఇక ఏడాది ముందు నుంచే జాతరలో అ భివృద్ధి పనులు చేపట్టి తమ మార్కు చూపించాలని మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం తహతహ... కానీ, పరిస్థితులు తిరగబడ్డాయి. ఏడాది నుంచి జాతర అభివృద్ధికి చేస్తున్న ప్రతిపాదనలు బుట్టదాఖలవుతున్నాయి. మొదట రూ.152కోట్లతో చేసిన ప్రతిపాదనలు తెరమరుగు కాగా, రెండు నెలల క్రితం సర్కారు ఆదేశాలతో రూ.104.58కోట్లతో చేసిన ప్రతిపాదనలు సూచనప్రాయంగా ప్రభుత్వం అంగీకరించినా ఇప్పటికీ నిధులు మంజూరు కాలేదు. వచ్చే ఏడాది జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జాతర జరగనుందని తెలిసినా.. నిధులు మంజూరు చేయకపోవడం గమనార్హం.

సమీక్షలు ఘనం.. నిధులు శూన్యం..

మేడారం జాతరకు ఈ ఏడాది 1.20కోట్ల భక్తులు వస్తారని అంచనాతో అధికారులు గత జనవరిలోనే ఏర్పాట్లకు సిద్ధమయ్యారు. జయశంకర్ జిల్లా జేసీ అమయ్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి నేతృత్వంలో ఓ బృందం శబరిమలైకు వెళ్ళి, అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం చేస్తున్న ఏర్పాట్లపై అధ్యయనం చేసి, నివేదికను అందించింది. దాని ఆధారంగా వచ్చే జాతరకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. వీటిలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, రబ్బరు డ్యాంల ఏర్పాటు అనేది కీలక ప్రతిపాదనలు. గత జనవరి నుంచి ఈనెలదాకా జాతరపై దాదాపు 10 కిపైగా సమీక్ష సమావేశాలు చేపట్టారు. ప్రతీ బుధవారం జాతర అభివృద్ధిపై సమీక్షిస్తూనే ఉన్నారు. కానీ, నిధులు లేక సమీక్షలన్నీ వృథాగానే మిగులుతున్నాయి. గత మార్చి నెలలో రూ.152కోట్లతో ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే తిరస్కరణకు గురైంది. జూన్ 29న మరోసారి రూ.104.58కోట్లతో ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ. సింగ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి చందూలాల్ సమక్షంలో హైదరాబాద్‌లో సమీక్షించి సూచనప్రాయంగా అంగీకరించారు. అయితే ఆ నిధులు ఇంకా మంజూరు కాలేదు.

అవగాహన లేమితో..

మేడారం జాతరపై జిల్లా అధికార యంత్రాంగంలో కీలక అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం కొంత మైనస్‌గా మారుతోంది. జేసీ అమయ్‌కుమార్ మినహా మిగతా ఉన్నతాధికారులు ఎవరికీ జాతరలో విధులు నిర్వహించిన పూర్వ అనుభవం పెద్దగా లేదు. దీంతో జాతరపై హడావుడి, ఆత్రుతలు తప్ప సరైన ప్రణాళికలు లేవనే విమర్శలున్నాయి. ఫలితంగానే జాతరకు ఏడాది ముందు నుంచే అంచనాలు.. సమీక్షలు, సమావేశాలు అంటూ సమయాన్ని వృథా చేశారనే విమర్శలు ఉన్నాయి.

రూ.2.72 కోట్లు అధికంగా..

ప్రభుత్వానికి జిల్లా అధికార యంత్రాంగం పంపిన ప్రతిపాదనలు పెద్దగా భారం పడేలా లేవు. 2016 జాతరకు ప్రభుత్వం రూ.101.86 కోట్లు మంజూరు చేయగా, ఈ సారి రూ.104.58 కోట్లు మంజూరు కోసం సూచనప్రాయంగా ఆమోదం తెలిపింది. అంటే కేవలం రూ.2.72కోట్లు మాత్రమే అదనపు నిధులు అందుతాయి.

ప్రతిపాదనల్లో హెచ్చుతగ్గులు..

గత జాతరలో పోలీసు శాఖకు రూ.4.57కోట్లు కేటాయిస్తే ఈ సారి రూ.13.42కోట్లు కేటాయించేలా ప్రతిపాదనలకు పంపారు. అలాగే క్రితం సారి నీటి సరఫరాశాఖ, పారిశుధ్యానికి రూ.21.75కోట్లు కేటాయించగా, ఈ సారి రూ.24.08కోట్లు ప్రతిపాదనలు పంపించారు. ఇలా అనేక శాఖలకు హెచ్చుతగ్గులతో గత జాతరతో సమానంగా నిధుల కోసం ప్రతిపాదనలు పంపగా, ప్రభుత్వం దాదాపుగా ఆమోదించింది.



హన్మకొండ నందన గార్డెన్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

'మిషన్ భగీరథ' పనులను గడువులోగా పూర్తి చేయాలి

ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి • ఐదు జిల్లాల అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష

కలెక్టరేట్(వరంగల్ అర్బన్)/
వరంగల్ అర్బన్ అగ్రికల్చర్

కొత్త సంవత్సర కానుకగా ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ మాట నిజం చేయడానికి ఇంకా నాలుగు నెలల గడువు మాత్రమే ఉందని మిగిలి ఉందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. 'రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రాజెక్ట్ ఇది... మీరు కూడా అంతే ప్రతిష్ఠాత్మకంగా భావించి పనిచేయాలి..' అని సూచించారు.

హన్మకొండలోని నందన గార్డెన్స్‌లో వరంగల్ బుధవారం ఐదు జిల్లాల అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ, చేప పిల్లల పంపిణీ, రైతు సమన్వయ కమిటీలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ మిషన్ భగీరథను ఎవ్వరూ తేలికగా తీసుకోవద్దని, పనిలో అలసత్వం ప్రదర్శిస్తే నష్టపోయేది మన జిల్లానే అని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జనవరి 1వ తేదీ నుంచి ప్రతీ ఆవాసానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5సెగ్మెంట్‌లలో పనులు జరుగుతున్నాయని, ఇవన్నీ డిసెంబర్ 31వ తేదీ నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథలో లక్ష్యాలను పూర్తి చేయడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

సమస్యలను గుర్తించి అవసరం ఉన్న చోట రీ షెడ్యూల్ చేసుకోవాలన్నారు. రైల్వే ట్రాక్‌ల వద్ద పైప్‌లైన్ వేయడం కోసం జాతీయ రహదారుల అనుమతితో పాటు ఇతర పనులు సరిచూసుకోవాలని సూచించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించాలన్నారు.

వరంగల్ అర్బన్‌కు నీళ్లు..

మిషన్ భగీరథ పనుల్లో వరంగల్ అర్బన్‌తో పాటు చుట్టుపక్కల మండలాలకు తాగునీరు అందించే ఎల్ అండ్ టి సెగ్మెంట్ పనులు నత్తనడకన సాగుతున్నాయని డిప్యూటీ సీఎం కడియం అన్నారు. అసలు వరంగల్ అర్బన్ జిల్లాకు నీళ్ళు ఇస్తామా.. లేదా అనేది అనుమానంగా ఉందని వెల్లడించారు. ఇక్కడ పైప్‌లైన్ వేయడంలో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని, అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయంతో లేకపోడంతో తీవ్ర





సమీక్షలో పాల్గొన్న రూరల్, మహబూబాబాద్, జయశంకర్ కలెక్టర్లు ప్రశాంత్ జీవన్‌పాటిల్, ప్రీతి మీనా, మురళి

సమస్య తలెత్తిందని తెలిపారు. వడ్డెపల్లి, నిట్, కాజీపేటలో కొన్ని సమస్యలు న్నాయని తెలిపారు. వర్కింగ్ ఏజెన్సీ పొంతన లేని లెక్కలు చెప్పడంతో డిప్యూటీ సీఎం అసహనం వ్యక్తం చేశారు. మీకు ఇంకా పైప్‌లైన్ మ్యానుఫాక్చరింగే అందుబాటులో లేదు పనులు ఎలా పూర్తిచేస్తారని ప్రశ్నించారు. ఈ విషయంలో కలెక్టర్ కలుగచేసుకుని డిసెంబర్ నాటికల్లా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

రీ షెడ్యూల్ ఇవ్వండి...

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పెద్దదైన మహబూబాబాద్ సెగ్మెంట్‌కు రీ షెడ్యూల్ ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పనుల్లో జాప్యం జరుగుతుండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మహబూబాబాద్ సెగ్మెంట్‌కు రీ షెడ్యూల్ ఇవ్వాలని ఆదేశించారు.

సమీక్షలతో సరిపెట్టవద్దు...

మిషన్ భగీరథ పనులు అనుకున్న గడువులోపు పూర్తి చేయాలంటే కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమీక్షలతో సరిపెట్టవద్దని డిప్యూటీ సీఎం అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్ళి పనులను పరిశీలించాలన్నారు. ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి పరిష్కార మార్గాలు వెతకాలన్నారు. కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు, వర్కింగ్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేసి పనులు పూర్తిచేయాలని సూచించారు.



సమావేశం జరుగుతుండగా ఎర్రబెల్లి దయాకర్‌రావుతో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సరదా సంభాషణ

10లోపు చేప పిల్లలను వదలాలి...

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 50శాతం నిండిన చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను వదిలేసే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని డిప్యూటీ సీఎం అన్నారు. సెప్టెంబర్ 10వ తేదీలోపు చేప పిల్లలను చెరువుల్లో వదిలేయాలని సూచించారు. చేప పిల్లలు ఎదగడానికి కనీసం మూడు నెలల పాటు చెరువుల్లో నీళ్ళు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.

రైతులకు పెట్టుబడి గొప్ప విషయం

రైతులకు ప్రభుత్వాలే పెట్టుబడి సమకూర్చడమనేది దేశంలోనే గొప్ప విషయమని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ పథకం సమర్థవంతంగా మలు చేయడం కోసం రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెవెన్యూ గ్రామాల్లో స్పష్టమైన టైటిల్ డీడ్ ఉన్న రైతుల వివరాలను సంబంధిత ప్రజా ప్రతినిధులకు అందజేయాలని సూచించారు.

సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రామ, మండల రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. సెప్టెంబర్ 10 నుంచి 14వ తేదీ వరకు కమిటీ సభ్యులకు వారు తీసుకునే నిర్ణయాలపై అవగహన కల్పించాలన్నారు. 2018-19 సవత్సరంలో రైతులకు అందించే పెట్టబడికి ఈ కమిటీలో దోహద పడతాయన్నారు.

పనుల్లో అలసత్వం వీడాలి

మిషన్ భగీరథ పనుల్లో అధికారులు అలసత్వం వీడాలని, స్థానిక ప్రజా ప్రతినిదులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను అదిగమించాలని ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, తాటికొండ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్, కొండా సురేఖ, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆరూరి రమేశ్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, చల్లా ధర్మారెడ్డి అన్నారు. శిథిలావస్థలో ట్యాంక్‌లను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను అధిగమిస్తాం..



మిషన్ భగీరథ పనుల్లో నెలకొన్న సమస్యలను అధిగమిస్తాం. సంబంధిత ఏజెన్సీలతో సమావేశం ఏర్పాటు చేసి తగు ఆదేశాలిస్తాం. పలు చోట్ల పైప్‌లైన్‌ను జాతీయ రహదారులపై నుంచి వెళ్ళడంతో పనుల్లో జాప్యం ఏర్పడింది. చేప పిల్లల పెంపకం కోసం అన్ని చర్యలు చేపడతాం.

- అమ్రపాలి, అర్బన్ కలెక్టర్

అన్ని చర్యలు తీసుకుంటాం



జనగామ జిల్లా పరిధిలో 628 హ్యాబిటేషన్లకు గాను 578హాబిటేషన్లకు బల్క్ వాటర్ సప్లై చేశాం.22స్ట్రక్చర్స్ నిర్మాణం పూర్తి అయ్యాయి. 1409.88 కిలోమీటర్ల పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయి. రైతు సమన్వయ కమిటీలకు సంబంధించి 191 రెవెన్యూ గ్రామాల్లో 1బీ రికార్డులున్న 140621 రికార్డుల్లో 80శాతం సర్వే పూర్తి చేశాం.

- శ్రీదేవసేన, జనగామ కలెక్టర్

మిషన్ భగీరథ పనులు వేగవంతం చేస్తాం

- సురేందర్ రెడ్డి, మిషన్ భగీరథ చీఫ్

మిషన్ భగీరథ పనులు నెమ్మదిగా జరుగుతున్న చోట వేగవంతం చేస్తాం. సకాలంలో పూర్తిచేయడానికి సంబంధిత వర్క్ ఏజెన్సీలతో సమావేశ ఏర్పాటు చేసి తగు ఆదేశాలు ఇస్తాం. దీంతో పాటు పురాతన ట్యాంక్‌లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని సురేదర్ రెడ్డి అన్నారు. ప్రజలు తమ నల్లా కనెక్షన్లు ప్రహారి గోడ లోపే ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



హన్మకొండ నందన గార్డెన్‌లో జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు

‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?

1. ‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచిందెవరు?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధును ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచిందెవరు?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మేవెదర్(అమెరికా)
బి) పకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సన్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘సంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అస్సాం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజౌరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్



10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?
ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డిబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనంద సేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూలల్

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ జంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. ‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణబీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్మృతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని

22. ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అస్సాం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?
ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియా



33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నౌరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) పోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహాన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. ‘జాట్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్స్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
